



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 248 | ది. 8-12-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## సైనిక సంక్షేమ నిధికి విరాళాలను అందించిన సి.ఎస్ శాంతి కుమారి



**హైదరాబాద్,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని సైనిక సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నేడు విరాళాలు అందచేశారు. రాష్ట్ర సచివాలయంలో నేడు తన కార్యాలయంలో సి.ఎస్ శాంతి కుమారి ని కల్నల్ రమేష్ కుమార్ కలిసిన సందర్భంలో సైనిక సంక్షేమ నిధికి విరాళాలను సి.ఎస్ అందచేశారు.

# పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే ఉంది

- ప్రైవేటు స్కూళ్లకంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే
- విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టి వ్యసనాలకు దూరంగా ఉండాలి
- కొంతమంది డ్రగ్స్ ను కూరగాయల్లా సాగు చేస్తున్నారు
- రాష్ట్రంలో డ్రగ్స్ అనే మాట వినబడకుండా ఉండేందుకు ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశాం
- మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశంలో సీఎం చంద్రబాబు వెల్లడి
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన చంద్రబాబు

**బాపట్ల మున్సిపల్ హైస్కూల్ లో తరగతులను సందర్శించి విద్యార్థులతోముచ్చటించిన ముఖ్యమంత్రి**





**బాపట్ల,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నిరంతరం నేర్చుకోవడం ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించగలమని, విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకుని కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని అన్నారు. బాపట్ల మున్సిపల్ స్కూల్ లో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిపి సమావేశాలు నిర్వహించడం దేశంలోనే తొలిసారి. ఒకేరోజు రాష్ట్రంలోని 45 వేల పాఠశాలల్లో ఈ ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నాము. ఈ సమావేశాల్లో దాదాపు 1 కోటి 20 లక్షల మంది తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొనడం సంతోషకరం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,ప్రభుత్వం సమన్వయంతో విద్యా వ్యవస్థలో పెనుమార్పులకు నాంది పలకడం శుభ పరిణామం. అందరం కలిసి పని చేస్తే అద్భుతమైన లక్ష్యాలను సాధించవచ్చు. ఇకపై ప్రతి ఏడాది డిసెంబర్ 7వ తేదీన ఈ ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తాము. మనిషి పుట్టిన నాటి నుండి చనిపోయే వరకు కొత్త విషయాలు తెలుసుకుంటూనే ఉండాలి. చిన్నప్పుడు విద్యను నేర్పించిన గురువులను ఎప్పుడూ మర్చిపోకూడదు. నేను ఇప్పటికీ చిన్నప్పుడు విద్య నేర్పించిన గురువులను గుర్తుచేసుకుంటూ ఉంటాను. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపైనే ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో విజన్ 2020 లక్ష్యంతో హైదరాబాదు ను అభివృద్ధి చేసి చూపించాను. ఇపుడు స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంతో ముందుకెళ్తున్నాను.

**విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలి:** విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత ఉన్నత స్థాయికి చేరుకోవాలి. బాగా చదువుకుంటే సంపదను సృష్టించవచ్చు. టెక్నాలజీని ఉపయోగించుకుని రాష్ట్రంలో రాబోయే రోజుల్లో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ కార్డులు , ప్రోగ్రెస్ కార్డులతో పాటు విద్యార్థుల అటిండెన్స్ సమాచారాన్ని ఫోన్ల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేస్తాము. తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు నిరంతరం పిల్లలను గమనిస్తూ ఉండాలి. తల్లిదండ్రులు పిల్లల చదువును పర్యవేక్షించాలి. మీ పనుల్లో మీరు ఉండి పిల్లల చదువును నిర్లక్ష్యం చేయొద్దు. పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు స్మార్ట్ ఫోన్ లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులే చూసుకోవాలి. అలాగే సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా అప్రమత్తంగా ఉండాలి. తెలియని వ్యక్తులకు సెల్ ఫోన్లలో ద్వారా సందేశాలు పంపడం, ఫోన్లలో అశ్లీల దృశ్యాలు చూడడం ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సాంకేతికతను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలి.

**డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాల నుంచే ప్రారంభం కావాలి:** గంజాయిని కొంతమంది ఇంట్లోనే సాగు చేస్తున్నారు. పెరట్లో కూరగాయ మొక్కల్లా పండిస్తున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ ,గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశాము. గంజాయి వినియోగాన్ని పూర్తిగా నియంత్రిస్తాము. మానవ సంబంధాలను నాశనం చేసే డ్రగ్స్ అనే మాట రాష్ట్రంలో వినబడకుండా చేస్తాము. మన

**దేశ గొప్ప సంపద కుటుంబ వ్యవస్థ :** కుటుంబ వ్యవస్థ మనదేశానికి లభించిన అద్భుతమైన సంపద. జపాన్, అమెరికాలాంటి దేశాలలో ఇంటర్మీడియట్ అయిపోయిన తర్వాత పిల్లలు సంపాదించుకొనే చదువుకోవాలి. పిల్లలు బాగా చదువుకుని వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి చేరుకోవాలి. మాతృదేవోభవ %-%పితృదేవోభవ- ఆచార్య దేవోభవ అని పెద్దలను మనం గౌరవిస్తాము. విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు ఆటపాటలతో పాటు ఆనందంగా చదువుకోవాలి. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనడం ద్వారా మానసిక దృఢత్వం, శారీరక దృఢత్వం కలుగుతుంది. గతంలో 11 డీఎస్సీ నిర్వహించి 1.50 లక్షల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం. ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తాము. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి భవనాలను పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ లైబ్రరీలు, డిజిటల్ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తాము. వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికే అన్ని పనులు పూర్తిచేస్తాము.

# బడి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సింది తల్లిదండ్రులే..!

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ & అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కల్యాణ్
- కడప మున్సిపల్ ఉన్నత పాఠశాల (మెయిన్స్) లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరు
- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి





(సి.రాజారెడ్డి)

**కడప, డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** బడి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన ప్రధాన బాధ్యత తల్లిదండ్రులదే అని.. అదే లక్ష్యంగా పేరెంట్, టీచర్ల సమావేశాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందని.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలిపారు. శనివారం కడప నగరపాలక ఉన్నత పాఠశాల (మెయిన్స్) లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి తోపాటు.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర పీఆర్ & ఆర్డీ కమీషనర్ కృష్ణ తేజ, జిల్లా ఇంచార్జి ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కడప ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆర్. మాధవి రెడ్డి, కమలాపురం, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, జేసీ అదితిసింగ్ లు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ సభలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాయల సీమ అంటేనే చదువుల నేల అని.. ఇలాంటి ప్రాంతానికి రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. రాయలసీమకు నేను వచ్చారాయలసీమ జిల్లాలు అత్యధికంగా లైబ్రరీలు ఉన్న ప్రాంతాలని... ఈ జిల్లాలో పుస్తక నిధి అధికంగా ఉండడంతో ఇక్కడి ప్రజల్లో విజ్ఞాన సంపద కూడా అధికంగానే వుంటుందనే భావనను వ్యక్తం చేశారు. ఎందరో విద్యావేత్తలు, కవులు, సాహితీవేత్తలకు పుట్టినిల్లు కడప అని కొనియాడారు. రాయలసీమ అంటే అభివృద్ధికి వెనకబాటు కాదని.. అవకాశాలను అందించే వనరుల నిధి అన్నారు. తాగునీటి కోసం ఎక్కడా ఇబ్బంది రాకూడదనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని.. గత ప్రభుత్వ హయాంలో చేయలేక వదిలేసిన పనులను కూడా పూర్తి చేస్తున్నామన్నారు. నీటి సమస్యను తీర్చి ఇక్కడి ప్రజలను ఆదుకుంటానని మాట ఇస్తున్నామ న్నారు. సమాజానికి సరైన చదువు ఇవ్వకపోతే అభివృ ద్ధికి కళ్లెం వేసినట్లే అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని.. విద్యార్థుల భద్రతకు పాఠశాల ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రుల బాధ్యత చాలా అవసరం అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం మౌలిక వసతులే కాకుండా.. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను, సత్ ప్రవర్తనను నేర్పించే ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందుకోసం పాఠశాల నిర్వహణ కమిటీలను పటిష్టంగా నిర్వహిస్తూ.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందుకోసం... పేరెంట్స్ కమిటీలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు సమన్వయంతో పనిచేసి ఆదర్శవంతంగా ముందుకెళ్లాలన్నారు. పాఠశాలలకు సంబంధించి ఏ అభివృద్ధి కార్యక్రమం అయినా పేరెంట్స్ కమిటీల ద్వారా నిర్వహించడం జరుగుతోందని.. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ పాఠశాలల ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రధానంగా ఉపాధ్యాయుల మీదే.. ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచి అక్కడ విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాల్లో ఆయా పాఠశాలను ఆధునిక దేవాలయాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి

## బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు ప్రభుత్వం ఆహ్వానం

- ఎర్రవల్లిలోని ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్‌ను కలిసిన మంత్రి పొన్నం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానించిన మంత్రి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఆహ్వానపత్రం అందించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్, డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** ఈ నెల 9న సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేయనున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తోంది. విగ్రహావిష్కరణకు రావాలని పలువురు ప్రముఖులకు ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్? అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్‌ను కలిసి ఈ నెల 9న జరగనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కోరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఆహ్వానపత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారు.

**కేసీఆర్‌కు ఆహ్వానపత్రం అందజేసిన మంత్రి పొన్నం :** ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ కలిశారు. ఆయనతో సుమారు గంట 15 నిమిషాల పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ప్రజాపాలన వేడుకలకు రావాలని కేసీఆర్‌కు పొన్నం ప్రభాకర్ ఆహ్వానపత్రం అందజేశారు. ఆయనతో పాటు ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్ , ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు ఉన్నారు. 'తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం మాజీ సీఎం కేసీఆర్‌ను తెలంగాణ ప్రభుత్వం తరఫున నేను, ప్రోటోకాల్ అధికారులము కలిశాము. తెలంగాణలో అందరినీ గౌరవించాలి అనేది మా పార్టీ తీసుకున్న నిర్ణయం. లంచ్ టైంలో వచ్చాము కనుక కేసీఆర్ లంచ్ చేయమంటే చేశాము. మా భేటీలో ఎటువంటి రాజకీయ అంశాలు చర్చకు రాలేదు. మేము అందరినీ ఆహ్వానిస్తున్నాం. కేసీఆర్ వస్తారా రారా అన్న నిర్ణయం పార్టీలో చర్చించి తీసుకుంటారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# విద్యారంగానికి ఏడాదికి రూ.14 వేల కోట్లు ఖర్చు

- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**పార్వతీపురం,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** విద్యారంగానికి ప్రభుత్వం ఏటా రూ.14 వేల కోట్లు వెచ్చిస్తోందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం పార్వతీపురం మండలం నర్సీపురంలో జరిగిన మెగా పేరెంట్స్ డే సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం పునరంకితం కావాలని అన్నారు. బంగారు భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తోందన్నారు. పిల్లలను చదువు వైపు ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మౌలిక సదుపాయాలు ఉన్నాయని, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. దేశానికి ఉపయోగపడే పౌరులను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. భావి పౌరుల కోసం ప్రభుత్వం తాగునీరు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంతో పాటు మరెన్నో అందజేస్తోందని తెలిపారు. గత ఐదేళ్లలో భారత ప్రభుత్వం ప్రతి ఏటా రూ.4 వేల కోట్లు విడుదల చేస్తున్నప్పటికీ, పాఠశాలల్లో మౌలిక వసతులు కనిపించడం లేదన్నారు. రాబోయే 30 ఏళ్ల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు విజన్ డాక్యుమెంట్లను ఏ2047లో సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి ప్రాంతంలో పెట్టుబడులను ఆకర్షించడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలను క్రీడలు, పర్యావరణాభివృద్ధికి అనుమతించాలని, డ్రగ్స్‌కు గురికాకుండా చూడాలని మంత్రి కోరారు. పంచాయతీల పని వ్యవస్థ, పౌరుని బాధ్యతలను పెంపొందించడానికి పాఠశాలల్లో "బాల పంచాయితీ" భావనను అనుసరించాలని ఆయన సూచించారు. పిల్లలు "తిరిగి ఇవ్వడం విధానం" గురించి ఆలోచించాలని ఆయన ఉద్బోధించారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం తల్లిదండ్రుల సమావేశం అనే మంచి భావనకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులు లక్ష్యాలను సాధించాలని కలలు కంటూ స్థానికంగా విద్యాసంస్థలను నెలకొల్పేందుకు ముందుకు రావాలన్నారు. ఒంటరి తల్లిదండ్రుల పిల్లల చదువుకు ఆసరాగా నిలిచేందుకు ముందుకు వచ్చాడు. జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 1590 పాఠశాలలు ఉన్నాయని, 95 వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. జిల్లాలో మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమాన్ని చేపట్టి పిల్లలకు సలహాలు, మార్గనిర్దేశం చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో నెగ్గిన విద్యార్థులకు సత్కారాలు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మధ్యాహ్నం భోజనాన్ని పాఠశాలలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి ఎస్ఎస్ శోబిక, పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, సబ్ డివిజనల్ పోలీసు అధికారి అంకితా సురానా, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## నిర్మాత దిల్‌రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి



**హైదరాబాద్, డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** టాలీవుడ్ నిర్మాత దిల్ రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి ఇచ్చింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్‌గా ఆయన్ని నియమించింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో దిల్‌రాజు రెండేళ్ల పాటు కొనసాగనున్నారు



## ప్రజలు ఆరోగ్య భద్రతకు ప్రతి ఒక్కరు భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఎన్ వాణి**



**కూకట్ పల్లి, డిసెంబర్7(వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్రంలో మెడ్విల్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అమీర్ పేట్ సర్కిల్లో కార్యక్రమంలో ముఖ్య అతిథులు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎన్ వాణి, మూసాపేట్ డిప్యూటీ కమిషనర్ బి వంశీకృష్ణ, ఎం రాజరత్నం డిఎఫ్ఓ, డాక్టర్ సతీష్, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ప్రకారం ముఖ్యంగా మనుషులకు, వస్తువులకు ఇన్సూరెన్స్ చాలా అవసరమని, ఆరోగ్య రీతిగా మోటార్ వెహికల్స్ గృహ పరికరాలు, ప్రతిదానికి ఇన్సూరెన్స్ ఎంతో ముఖ్యమని జేబులో డబ్బు లేకున్నా మనకు ఇన్సూరెన్స్ ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఇన్సూరెన్స్ వల్ల హాస్పిటల్ లో ఈ వ్యాధినైనా నయం చేసుకోవడానికి ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో మేలు చేస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరు ఆలోచించి ఇన్సూరెన్స్ చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడ్విల్ మేనేజింగ్ డైరెక్టర్ జి. ఈశ్వర్ రావు,కమిటీ సభ్యులు నాగేందర్ రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డులో గ్రావెల్ రోడ్డు పనులకు శంకుస్థాపన

**పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి**



**తొర్రూర్ డిసెంబర్ 7 (వార్తా ప్రభ)**స్థానిక మున్సిపాలిటీలోని పదవ వార్డులో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా 15 లక్షల రూ, మంజూరైన, గ్రావెల్ రోడ్డు పనులకు శనివారం పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి శంకుస్థాపన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించారని, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఇప్పటికే ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.మున్సిపాలిటీలోనీ అని వార్డను అభివృద్ధి చేసేందుకు స్వయ శక్తుల కృషి చేస్తానని, ఆమె వార్డులో నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు సరిగ్గా ఉండే విధంగా చూసుకోవాలని లేనట్లయితే సంబంధిత కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పగలు రాత్రి అనే తేడా లేకుండా పనిచేస్తున్నామని తెలిపారు. కావున ప్రజలు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకరించాలని, ఆమె కోరారు. ఇందిరామ రాజ్యంలో రానున్న రోజుల్లో, ఇంటింటి సౌభాగ్యం చేకూరుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ సీనియర్ నాయకులు పెద్దగాని సోమన్న, గంజి విజయపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాపు రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రవణ్, అచ్చి రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, దొంగరి రేవతి శంకర్, గజానంద్, వెంకటాచారి, కిషన్ యాదవ్, గుండాల నరసయ్య, సురేష్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్నాస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**శాసనసభ్యులు అరికేపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 7 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య



మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చ సుకొనగా పలువురు లబ్ధి దా రులకు సీఎ ంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 2,10,000/- రెండు లక్షల పది వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్బంగా తెలియచేశారు.మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# త్రాగునీరు సంపు నిర్మాణ పనులు పరిశీలన!!

- త్వరితగతిన పనులు పూర్తి చేయాలి
- వీలైనంత త్వరగా ప్రజలకు త్రాగునీరు అందిస్తాం
- 20వ డివిజన్ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం: డిసెంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ పరిధిలో చేపడుతున్న త్రాగునీరు సంపు నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు ఆ డివిజన్ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్. పరిశీలన అనంతరం కార్పోరేటర్ మీడియాతో మాట్లాడుతూ...త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేయాలి అని కాంట్రాక్టరును ఆదేశించారు. నాణ్యత లోపం లేకుండా నిర్మాణం చేపట్టాలని సూచించారు. వీలైనంత త్వరగా భరత్ నగర్, తబిత ఆశ్రమ కాలనీ, ఎస్టీ కాలనీ ప్రజలకు త్రాగునీరు అందిస్తాం అని తెలిపారు. నిర్మాణానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే, మేయర్, ఇన్చార్జి కమిషనర్, సంబంధిత అధికార బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# శోభాయమానంగా అయ్యప్ప మహా పడిపూజ ఉత్సవం!!

- అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగిన దేవాలయం
- మంత్రముగ్ధుల్ని చేసిన భజన పాటలు, భక్తి గీతాలు
- పంచామృత, కుంకుమ, చందన, పసుపు, పుష్ప అభిషేకాలతో తడిసి ముద్దయిన మణికంఠుడు
- అగ్నిగుండ ప్రవేశంతో భక్తిని చాటుకున్న స్వాములు
- కనీవిని ఎరుగని రీతిలో ఉత్సవం నిర్వహించిన ధర్మశాస్త్ర భజన బృందం





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** శోభాయమానంగా అయ్యప్ప మహా పడిపూజ ఉత్సవం శుక్రవారం అర్ధరాత్రి గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలో గల శివాలయంలో శ్రీ ధర్మశాస్త్ర భజన బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. పడిపూజ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా ముందుగా బ్రహ్మశ్రీ సంజీవ నంబూద్రి, శివాలయం ప్రధాన అర్చకులు వెంకటేశ్వర శర్మ మంత్రోచ్చరణలతో పంచామృత, కుంకుమ, చందన, పసుపు, పుష్ప అభిషేకాలతో తడిసి ముద్దయ్యేలా మణికంఠుడుకు అభిషేకాలను నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప, శరణం శరణం అయ్యప్ప....స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో దేవాలయం మార్మోగింది. ఈ మహాపడి పూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలు ఆలపించారు. అగ్నిగుండ ప్రవేశంతో భక్తిని చాటుకున్నారు స్వాములు. ధర్మశాస్త్ర



భజన బృందం సభ్యులు నాగండ్ల రవికుమార్ అయ్యప్ప స్వామికి అభిషేకాలను నిర్వహించి, అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ...... స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడుతూ, 18 పడిమెట్లకు పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించడం భక్తుల ప్రజల పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన పడిపూజ ఉత్సవం శనివారం ఉదయం తెల్లవారుజామున 4 గంటల 30 నిమిషాల వరకు కూడా పూజా కార్యక్రమాలు, మహా బిక్ష కొనసాగడం మర్చిపోలేని సంతోషకర ఘట్టాలు అని అన్నారు. సుమారు 1200 మందికి పైగా పడిపూజలో స్వాములు, భక్తులు పాల్గొనడం ఆశ్చర్యానికి గురి చేసిందని సంతోషం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో నిరుపేదలకు సొంత ఇల్లు!!

- ఏడాది పాలనలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం
- నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తాం
- లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించడం సంతోషం
- ప్రజా పాలనలో రైతు రుణమాఫీ, 500కే గ్యాస్, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం
- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ పాలనలో నిరుపేదలకు సొంత ఇల్లు అందించడం సంతోషాన్ని కలిగిస్తున్నదని అన్నారు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు శనివారం రామగుండం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గతంలో లక్కీ డ్రా పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను దక్కించుకున్న లబ్ధిదారులకు బ్లాకులలో కేటాయించిన ఇండ్లను లాటరీ పద్ధతి ద్వారా నిర్వహించి లబ్ధిదారులకు అలాట్మెంట్ పత్రాలను అందజేశారు ముఖ్య అతిథులు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు, లబ్ధిదారులకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తాం అని అన్నారు. దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దు అని సూచించారు. లంచగొండితనాన్ని రూపుమాపుతామని తెలిపారు. కేవలం ఏడాది పాలనలోనే ఇచ్చిన ఎన్నికల హామీలన్నీ అమలుపరిచి ప్రజలకు విశ్వాసం కల్పిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా 32 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన గొప్ప మానవత్వం కలిగిన ముఖ్యమంత్రిగా నిలుస్తున్నారు అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మార్వో, ఆర్డీవో, రెవెన్యూ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించడం ఐఎన్టియుసి ధ్యేయం!!

- సింగరేణిలో వచ్చే ఎన్నికల్లో 11కు 11 గెలుస్తాం
- సింగరేణి కార్మికుల సొంతింటి కలకై కృషి చేస్తాం
- ఇన్కమ్ టాక్స్ రద్దు కోసం నాయకులు సంజీవరెడ్డి, జనక్ పోరాటం
- కష్టకాలంలో యూనియన్లో ఉన్న వారికే అవకాశాలు
- ఐ.ఎన్.టి.యు.సి. సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జనగామ శ్రీనివాస్ గౌడ్




**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించడం ఐఎన్టియుసి ధ్యేయం అని తెలిపారు ఆ యూనియన్ సెంట్రల్ కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జనగామ శ్రీనివాస్ గౌడ్. ఈ మేరకు శనివారం హైదరాబాదులో జరిగిన యూనియన్ సమావేశంలో ముఖ్య అతిథులు జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్ లను ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు పలువురు నాయకులు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..... సింగరేణి కార్మికుల సొంతింటి కలకై కృషి చేస్తాం అని, ఇన్కమ్ టాక్స్ రద్దు కోసం నాయకులు సంజీవరెడ్డి, జనక్ పోరాటం చేస్తూనే ఉంటారు అని తెలిపారు. కష్టకాలంలో యూనియన్లో ఉన్న వారికే అవకాశాలు ఇస్తామని నాయకులు తెలిపినట్లు పేర్కొన్నారు. సింగరేణిలో వచ్చే ఎన్నికల్లో 11కు 11 గెలుస్తాం అని తెలిపారు. ఐఎన్టియుసి నాయకులు సదానందం, టైసన్ శీను, గడ్డం కృష్ణ, అరగంటి కృష్ణ, మల్లికార్జున్, మంద రమేష్, పుట్ట రమేష్ తదితరులు జాతీయ నాయకులు సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్ లను ఘనంగా సన్మానించారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 7 (వార్తా ప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కథక్ మరియు వీణ మరియు గాత్ర కచేరి ఎంతగానో అలరించింది. డాక్టర్ చంద్రతప సహా రాయ్ తన శిష్య బృందం చే కథ నృత్య ప్రదర్శనని ప్రదర్శించారు. సరస్వతి వందన,శివ వందన, ఝాప్తల్,దర్బారీ తరణ,గురు వందన,తీన్ తాల్,ధమార్ తాల్,గంగ అవతరణ,రూపక తాళ్ అంశాలను కళాకారులూ సర్వజ్ఞ,శాన్వి,ప్రీతి వైష్ణవి, ఆరాధ్య,సుభద్ర, త్రిప్తి,మీద, సాచి,నైనికా,అంబికా,అవని మొదలైన వారు ప్రదర్శించారు. కుమారి మధురిమా మరియు అరుణిమ వీణ గాత్ర కచేరి అలరించింది.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## కన్నుల పండుగగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం!!

- ఫస్ట్ వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు
- స్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలి
- కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మనాలి రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** కన్నుల పండుగగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం గోదావరిఖని జిఎం కాలనీ హనుమాన్ దేవాలయంలో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి రామగుండం ఎమ్మెల్యే సతీమణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మనాలి రాజ్ ఠాకూర్ తిలకించారు. ఈ సందర్భంగా స్వామికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అభివృద్ధి పనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చి ప్రజలంతా సుభిక్షంగా వర్ధల్లాలని ఆ భగవంతుడు ప్రార్థించినట్లు తెలిపారు.

## "ప్రభుత్వ పథకాలపై సాంస్కృతిక బృందం ద్వారా ప్రజలకు అవగాహన"



**అడ్డగూడూర్: డిసెంబర్7 (వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు -20 24 లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులచే ప్రజాపాలన కళాయాత్ర చేపట్టడం జరిగింద ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి, గృహ జ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ,పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లాలో అడ్డగూడూరు మండలంలోని జానకీపురం, ధర్మారం, లక్ష్మీదేవికాల్వ, చిన్నపడిశాల, చౌళ్లరామారం గ్రామాలల్లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం తమ ఆటపాటలతోని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులు,మాపల్లె శంకర్, బోనాల నరేందర్,రాచకొండ రంగన్న, మైసొల్ల సురేష్, గుండెల లింగస్వామి, పాశం రాములు, యాటసంధ్య, , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని క్రీడా పోటీల్లో రాణించాలి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**



**దుండిగల్ డిసెంబర్ 7 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి చర్చ్ గాగిల్లాపూర్ లోని సెయింట్ ఇగ్నటస్ వారు నిర్వహిస్తున్న వాలి బాల్ టోర్నమెంట్ కార్యక్రమంను శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని, అదేవిధంగా అన్ని క్రీడా పోటీల్లో చురుకుగా పాల్గొని రాణించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు యువతను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులు రంజిత్ రెడ్డి ని అభినందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మా రావు, కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, భారత్ కుమార్, నాయకులు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్జీ ప్లే స్కూల్ ను ప్రారంభించిన బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**దుండిగల్ డిసెంబర్ 7 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలోని 26వ వార్డు కేవీఆర్ వ్యాలిలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్జీ ప్లే స్కూల్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు అనీల్, రఘు, రాధిక, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వైసీపీలో వారంతా సైలెంట్... ఎందుకలా ?

వైసీపీ అధికారంలో ఉన్న అయిదేళ్లలో ఒక వెలుగు వెలిగిన నేతలు అంతా ఇపుడు ఫుల్ సైలెంట్ అవుతున్నారు. పార్టీని పూర్తిగా పక్కన పెట్టేస్తున్నారు. అధినాయకత్వం సమీక్షలు చేసినా లేక ప్రజలతో మమేకం కావాలని కోరినా పెద్దగా రియాక్టు కావడం లేదు. ముఖ్యంగా ఉమ్మడి విశాఖ జిల్లాలో టీడీపీ అత్యంత పటిష్టంగా ఉంది. వైసీపీ వేవ్ లో సైతం విశాఖ సిటీలో నాలుగు అసెంబ్లీ సీట్లను టీడీపీ గెలుచుకుని సత్తా చాటింది.ఇక 2024 ఎన్నికలకు వచ్చేసరికి కూటమి పెను ప్రభంజనంలో విశాఖ మొత్తం రూరల్ సిటీ అన్న తేడా లేకుండా అన్ని చోట్లా కూటమి అభ్యర్ధులే గెలిచారు. అలా కూటమిలోని మూడు పార్టీలూ ఫుల్ యాక్టివ్ మోడ్ లో పనిచేస్తూంటే వైసీపీలో మాత్రం నిశ్శబ్ద వాతావరణం కనిపిస్తోంది.పార్టీలో మంత్రులుగా పనిచేసిన వారు సీనియర్ నేతలు కూడా సందడి చేయడం లేదు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మొదటి మూడేళ్ళ పాటు మంత్రిగా పనిచేసిన భీమిలీ మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ఇప్పుడు గప్ చుప్ అయ్యారు అని అంటున్నారు. ఆయన తన విద్యా సంస్థలను తన వ్యవహారాలను చూసుకుంటూ వాటికే పరిమితం అయ్యారని చెబుతున్నారు ఆయనకు వైసీపీ పెద్ద పీట వేసింది మంత్రి పదవి పోగానే జిల్లా ప్రెసిడెంట్ గా కూడా చేసింది. అయితే ఆయన ఇపుడు పార్టీలో అయితే అంతగా కనిపించడం లేదు. తన వ్యాపార వ్యవహారాలకు ఈ రాజకీయాలు అడ్డు వస్తాయని ఆలోచిస్తున్నారేమో అని కూడా అంటున్నారు. అదే విధంగా చూస్తే ఉప ముఖ్యమంత్రిగా చేస్తూ కీలకమైన పంచాయతీ రాజ్ శాఖలను గ్రామీణాభివృద్ధి శాఖలను రూరల్ జిల్లాకు చెందిన బూడి ముత్యాలనాయుడుకు వైసీపీ అధినాయకత్వం అప్పగించింది. ఆయన కుమార్తెకు 2024 ఎన్నికల్లో మాడుగుల టికెట్ ఇచ్చి ఆయనను అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీకి దించింది.అయితే ఓటమి పాలు అయ్యాక బూడి ముత్యాల నాయుడు పెద్దగా కనిపించడం లేదు అని అంటున్నారు. ఆయనను అనకాపల్లి వైసీపీ అధ్యక్షుడిగా పార్టీ నియమించినా ఆయన ఎక్కడా పెద్దగా సీన్ లోకి రావడం లేదు అని అంటున్నారు. తనకు మాడుగుల సీటునే 2024 ఎన్నికల్లో ఇస్తే గెలిచి వచ్చేవాడిని అన్న భావన ఆయనలో ఉందని అంటున్నారు. అలా హ్యాట్రిక్ విక్టరీ పార్టీ నిర్ణయం వల్ల పోయిందని ఆయనలో అసంతృప్తి అయితే ఉందని చెబుతున్నారుఏది ఏమైనా బూడి మాత్రం యాక్టివ్ గా అయితే లేరు అని అంటున్నారు. ఇక గుడివాడ అమర్నాథ్ కి వైసీపీ ఇచ్చిన అవకాశాలు ఎవరికీ ఇవ్వలేదు. ఆయనకు అనకాపల్లి నుంచి ఎంపీగా ఎమ్మెల్యేగా, అలాగే గాజువాక నుంచి ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చింది. ఇక 2014 నుంచి 2019 మధ్యలో ఆయననే ఉమ్మడి విశాఖ జిల్లాకు అధ్యక్షుడిగా ఇఊడా చేసింది. ఇపుడు మరో మారు విశాఖ జిల్లా బాధ్యతలు అప్పగించింది. అయితే గుడివాడ దూకుడు అయితే గతంలో ఉన్నంతగా లేదని అంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్

### ఎమ్మెల్యే కుంభం చేతుల మీదుగా కరపత్రాల ఆవిష్కరణ



**వలిగొండ డిసెంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన టువంటి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టినటు వంటి సంక్షేమ పథ కాలు కార్యక్రమాలు పది నెలల కాలంలోనే పదేళ్ల తెలంగాణ వెనుకబాటును రూపుమాపిన ప్రజా ప్రభుత్వ ప్రజా పాలన సారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మూడోసారి గెలిచినటువంటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ గూడూరు నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రజాపాలన భువనగిరి నియోజకవర్గంలో ఏడాది పూర్తయిన సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ భువనగిరి గడ్డపై 40 ఏళ్ల చరిత్ర తీరగా రాసిన భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మరియు స్టేట్ ప్రెసిడెంట్ డెలిగేట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకులు పల్సం సతీష్ యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి గణేష్ రెడ్డి,మండల నాయకులు యాస నవీన్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర సత్యాల హారాలు




నోరు మంచిదైతే
ఊరు మంచిదవుతుంది
తీరే బాగుంటే
పేరు తెచ్చి పెడుతుంది
మనసు శుద్ధమైతే
పసి పిల్లల్లాంటి
దైవత్వం వస్తుంది
ప్రశాంతత తెస్తుంది
మాటపై నిలబడితే
మర్యాద దక్కుతుంది
ఆదర్శమవుతుంది
స్ఫూర్తినే ఇస్తుంది
సత్యమే పలికితే
మెచ్చుకొనును దైవము
సత్యాన్వేషణ ఘనము
చేకూర్చును విజయము
బద్ధకం వదిలితే
కష్టాన్ని నమ్మితే
ఫలితమే ఉంటుంది
పట్టుదల నీదైతే

-గద్వాల సోమన్న,
9966414580

# దుర్గాఘాట్‌లో త్యాగరాజ పంచరత్న కీర్తనల గానామృతం

### కృష్ణవేణి సంగీత నీరాజనం ఫెస్టివల్ లో ఆదివారం దేవీ కృతులతో కొనసాగనుంది





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణానది ఒడ్డున ఉన్న పవిత్ర దుర్గాఘాట్‌లో శనివారం 25 మందికి పైగా విజయవాడ కళాకారుల త్యాగరాజ పంచరత్న కీర్తనల ఆలాపనతో కర్ణాటక సంగీత గానామృతం ప్రవహించింది. కృష్ణవేణి సంగీత నీరాజనం ఉత్సవంలో ఈ కార్యక్రమం, ప్రముఖ సంత కవి త్యాగరాజ స్వామి రాసిన శాశ్వత కృతులకు నివాళిగా, ఆంధ్రప్రదేశ్ సంగీత సంపదను ప్రతిబింబిస్తూ ముగ్ధులను చేసింది.కనకదుర్గామందిరం ఈవో కే ఎస్ రామారావు హాజరై, ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాముఖ్యతను మరింత పెంచారు. దుర్గాఘాట్ సేదతీరిన వాతావరణం ఈ గాన సమర్పణకు కృష్ణా తరంగాలు స్వాగతం పలికాయి. అందరి హృదయాలను పులకింప జేసింది.ఫెస్టివల్ ఆదివారం కూడా కొనసాగనుంది. ఉదయం 8:30 గంటలకు, కళాకారులు శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో దేవీ కృతులను ఆలపించి, దుర్గాదేవికి నివాళి అర్పించి, భక్తి గానంతో పండుగను మరింత మహోత్సవంగా చేస్తారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని మిస్ అయినవారికి, టూరిజం మంత్రిత్వ శాఖ యూట్యూబ్ ఛానల్‌లో రికార్డింగ్ అందుబాటులో ఉందని ఆలయ అధికారులు తెలిపారు.కృష్ణవేణి సంగీత నీరాజనం ఉత్సవం భారతదేశం యొక్క వైవిధ్యమైన సాంస్కృతిక వారసత్వానికి ఒక ఘనోత్సవం, సంప్రదాయ కళల అభివృద్ధికి టూరిజం మంత్రిత్వ శాఖ అంకితభావాన్ని ప్రతిఫలిస్తోందనిపిస్తోంది

# విద్యారంగంలో నూతన శకానికి నాంది పలికిన రాష్ట్ర ప్రభుత్వం -బైరెడ్డి జయరామిరెడ్డి

**కనిగిరి డిసెంబర్ 7 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి జయరామిరెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో మంచి పాఠశాలలతో పాటు, మానసిక శారీరక అభివృద్ధికి తల్లితండ్రుల దృష్టి ఎంతో అవసరమని గుర్తు చేశారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఇందులో భాగంగానే విద్యారంగంలో నూతన శకానికి ప్రభుత్వం నాంది పలికిందన్నారు. విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని, దీనిపై అందరూ సమిష్టిగా కృషి చేయాలని బైరెడ్డి పిలుపునిచ్చారు. వగ్గంపల్లి పాఠశాల అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బైరెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల




తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసి ప్రైవేటు పాఠశాలలతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు బైరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉప్పుగండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసాగా కొల్లు రవీంద్ర

- నియోజకవర్గంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత
- ప్రతి ఒక్కరికీ తోడుగా ఉంటానని మంత్రి హామీ



**మచిలీపట్నం డిసెంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆపదలో ఉన్న వారికి అనుక్షణం అండగా ఉంటానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని మంత్రి గారి నివాసంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల్ని అందించారు. పేదలకు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గత ఐదు సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి సహాయ నిధిని నిర్వీర్యం చేశారన్నారు. ఎవరికి ఎప్పుడు ఎక్కడ ఎలాంటి సాయం కావాలన్నా తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న వారు.. జన్ను నారాయణమ్మ రూ.40 వేలు, తుమ్మల సత్యన్నారాయణ రూ.57 వేలు, హాలీ మున్నీషా రూ.1.50 లక్షలు, షేక్ మున్వర్ రూ.30 వేలు, మిస్కిన్ రూ.42 వేలు, ఇక్కుర్తి సాయి బాబు రూ.92 వేలు, నర్గిష్ ఫాతిమా రూ.30 వేలు, చిట్టజల్లు రాజశేఖర్ రావు రూ.1.58 లక్షలు, తమటం శ్రావణి రూ.37, పెడిరింగ ధనెమ్మ రూ.60, జడ్డు వెంకటేశ్వరరావు రూ.30 వేలు, విశ్వనాథపతి రోహిత్ రూ.60 వేలు, శ్రీరాం నాగబాబు రూ.1.66 లక్షలు, గౌర సుబ్బలక్ష్మి రూ.51 వేలు, మద్దుల లక్ష్మి రూ.1.08 లక్షలు, ఎం.జహీరుద్దీన్ రూ.37 వేలు, కొల్లు చిన్ని రూ.82 వేలు, గోశాల నాగబాబు రూ.లక్ష, బొప్పనమ్మ రూ.37 వేలు

# తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలి

- డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతాం
- త్వరలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు
- మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం డిసెంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** తల్లిదండ్రులు ఉపాధ్యాయుల అనుసంధానంతో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకే మెగా పేరెంట్స్ డే ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక మున్సిపల్ గర్ల్స్ పార్క్ హై స్కూల్ నందు శనివారం మెగా పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ ఆర్యోక్తి, తల్లిదండ్రులు మనకు జన్మనివ్వగా, సమాజంలో నడుచుకునే విధానం, విద్య నేర్పేది ఉపాధ్యాయులు, మన ఉన్నతిని ఆశించే గురువులను తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రంలో 18 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్నట్లు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించి భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. నేటి సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలంటే విద్య ప్రధాన పాత్ర పోషిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు అభివృద్ధి చేయడంతో పాటు డ్రాప్స్ అవుట్స్ నివారణకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో తొలిసారి మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ దే అన్నారు. త్వరలో ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా తెలుగువారు ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆనాడు రాష్ట్రంలో ఐటీ అభివృద్ధి చేయడమే తార్కాణం అన్నారు. మహిళల్లో చైతన్యం తేవడానికి స్వర్గీయ ఎన్టీఆర్ తిరుపతిలో దేశంలో తొలిసారి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన విషయం మంత్రి గుర్తు చేశారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పుట్టిన గడ్డకు మంచి పేరు తేవాలని విద్యార్థులు ప్రతిరోజు తమ మనసుల్లో భగవంతుని ప్రార్థించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆదర్శంగా ఉంటూ సెల్ ఫోన్ అవసరం మేరకే వినియోగించేలా చూడాలని మంత్రి సూచించారు. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతున్నట్లు మంత్రి వెల్లడించారు. పాఠశాల స్థాయిలోనే ఈగల్ ఫోర్స్ టీమ్ లను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.ఇన్నోవేషన్స్ కోసం మచిలీపట్నం నేషనల్ కాలేజీలో త్వరలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. 2025 జనవరి 2, 3 తేదీల్లో మచిలీపట్నంలో యువ కెరటాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు



తెలిపారు.మున్సిపల్ పార్క్ గర్ల్స్ హైస్కూల్లో గత ఏడాది పదవ తరగతిలో 90% ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు మంత్రి సూచించారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తమ సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం మంత్రి తల్లిదండ్రులచే తమ పిల్లలను ప్రతిరోజు బడికి పంపుతామని, వారి విద్యా, మానసిక, నైతిక వికాసానికి చేయూతనిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. మాజీ పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర పోషిస్తారని, అందుకే తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ప్రభుత్వం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. వారానికోసారైనా ఇలాంటి సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థులు సెల్ ఫోన్ దుష్పరిణామాలకు గురికాకుండా చూడాలని సూచించగా, డీఈవో వెంటనే స్పందించి సోమవారం నుండి శనివారం వరకు రోజుకో తరగతి చొప్పున విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి రామకృష్ణను డీఈవో ఆదేశించారు. ఈ పాఠశాలలో స్కూల్ అవర్స్ లో ఉపాధ్యాయులు సెల్ఫోన్ వినియోగం నిషేధం ఇప్పటికే అమలు చేస్తున్నట్లు డీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు బండి రామకృష్ణ, సోడిశెట్టి బాలాజీ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యోన్నతికి పలువురు తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు ఉపాధ్యాయులతో పంచుకున్నారు.బందరు మండల ఎంఈఓ దుర్గాప్రసాద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.స్థానిక డివిజన్ ఇంచార్జ్ రాంబాబు వందన సమర్పణ గావించారు. డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, పలువురు స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దావు వారి గ్రామదేవత అంకమ్మతల్లి దేవస్థానం లో వైభవంగా అయ్యప్పస్వామి భజన

### అయ్యప్ప శరణు ఘోషతో మార్మోగిన అంకమ్మతల్లి ఆలయ ప్రాంగణం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ రూరల్,గన్నవరం నియోజకవర్గ పరిధిలోనిపి నైనవరం గ్రామంలో దావు వారి గ్రామదేవత అంకమ్మతల్లి దేవాలయం లో శుక్రవారం రాత్రి వందలాది మంది అయ్యప్ప మాలాధారణ భక్తులతో అయ్యప్ప స్వామి భజన అత్యంత వైభవంగా జరిగింది. భజనలో భాగంగా భక్తి గీతాలు, అయ్యప్పస్వామి శరణం ఘోష తో ఆలయ ప్రాంగణం,పరిసర ప్రాంతాల్లో మార్మోగింది. అయ్యప్ప శరణు ఘోష తో మాలాధారణ భక్తులు పులకించారు. ఈకార్యక్రమాల్లో భాగంగా స్వాములు అయ్యప్ప స్వామి భజన తో పాటుగా భవానీలు అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు కార్యక్రమం నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. పూజారి తులసి మంత్రాలతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు,ఆత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో పుస్తకాలు,వాటర్ బాటిల్స్ పంపిణి



**కనిగిరి డిసెంబర్ 7 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో విద్యార్థులకు పుస్తకాలు, వాటర్ బాటిల్స్ ను 269 బూత్ ఇంచార్జ్ షేక్ ఫత్తు మస్తాన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం మాలకొండయ్య మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ పాఠశాల స్థాయి నుంచి రావాలని వారి ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండడం వారిని మంచి మార్గంలో నడిపించే సాధనమవుతుందని, విద్యార్థులు పాఠశాలలో జరిగే అన్ని విషయాలను తల్లిదండ్రులకు తెలియజేయాలని తద్వారా ఒక మంచి వాతావరణాన్ని పాఠశాలలో నెలకొల్పువచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, మొబీనా మౌలాలి, మాచర్ల రహిమాన్, జనసేన పార్టీ నాయకులు యలమందల రహీముల్లా, షేక్ సంధాని, సుభాని, టిడిపి మహిళా మణులు షేక్ రహీమున్నీ, రమాదేవి, నూర్జహాన్, ఈశ్వరమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజంలోని ప్రజలు కలసి పనిచేస్తే

### విద్యార్థుల ప్రగతి సాధ్యమవుతుంది- నాగేశ్వర రెడ్డి

**రెడ్డిగూడెం డిసెంబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** రెడ్డిగూడెం మండల ంలో పలు స్కూల్స్ లో తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో తె దే పా మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ఈ ఆత్మీయ సమావేశాలను ఉద్దేశించి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముందుగా ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ని అభినందించారు.సాంస్కృతిక కార్యక్రమాలను, ఆటల పోటీలను తిలకించారు బహుమతి ప్రధానం కూడా చేశారు.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పిల్లల విద్యాభివృద్ధికి దోహదపడే పలు అంశాలను నాగేశ్వర రెడ్డి ప్రస్తావించారు.పిల్లల చదువుకు అనుకూలమైన ప్రశాంతమైన శుభ్రమైన పరిసరాలను ఏర్పాటు చేయాలనీ విద్యాభ్యాసానికి ప్రేరణ కలిగించే పుస్తకాలు విద్యా సామాగ్రి ఆటల సామాగ్రి అందుబాటులో ఉంచాలనీ అన్నారు.పిల్లలతో సమయాన్ని గడిపి వారు చదువు వైపు దృష్టి పెట్టేలాగా చేయడంపిల్లలను ప్రోత్సహించి వారిలో స్ఫూర్తినివ్వడంపిల్లలలో నైపుణ్యాలను గుర్తించి వారి అభివృద్ధికి సహకరించడం విద్యార్థులకు పాఠాలు బోధించడంలో కొత్త పద్ధతులను ఉపయోగించడం ఆరోగ్యకరమైన ఆహారం సరైన నిద్ర శారీరక శ్రమ ద్వారా పిల్లల శరీర దారుడ్యాన్ని మెరుగుపరిచేలాగా చేయాలని అన్నారు.సరియైన పద్ధతిలో టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా విద్యను సులభతరం చేయడం పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం,తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజంలోని వ్యక్తులు కలసి పిల్లల అభివృద్ధికి పనిచేయడం మొదలైన అంశాలు పరిగణలోకి తీసుకుంటే పిల్లల విద్యాభివృద్ధి మెరుగవుతుందని నాగేశ్వరరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి బొమ్మిన కోటేశ్వరరావు, సుబ్బారెడ్డి అశోక్ రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## బివిఎన్ఆర్ జడ్పీహైస్కూల్ నందు మెగా పిటిఎం సమావేశం



**కలువాయి డిసెంబర్ 07 (వార్తాప్రభ)** బివిఎన్ఆర్ జడ్పీ హైస్కూల్ నందు ఎస్డి అబ్బాస్ అలీ మండల విద్యాశాఖ ద్వితీయ అధికారి జి శేషగిరిరావు మరియు స్పెషల్ ఆఫీసర్ అనిత ఆధ్వర్యంలో మెగా పీటీఎం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ సుమన్ కూటమి నాయకులు జి వెంకటేశ్వర నాయుడు చల్లా రఘురాంరెడ్డి గడ్డం కిషోర్ రెడ్డి చల్లా శివారెడ్డి అల్లంపాటి వేణుగోపాల్ రెడ్డి దండు పెంచలయ్య మరియు ఎస్ఎంసి చైర్మన్ మహేష్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం గురించి వారు మాట్లాడుతూ విద్యార్థులకు వారి యొక్క ముఖ్య సూచనలు మరియు సలహాలను అందించి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా కృషి చేయాలని విద్యార్థులకు సందేశం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఉపయోగపడే సహాయ సహకారాలు అందించవలసింది గా తెలియజేశారు..అనంతరం విద్యార్ధుల తల్లిదండ్రులు కు రంగోలి మరియు ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహు మతులు ప్రదానం చేయడం జరిగింది.అదేవిధంగా విద్యార్ధులకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడ ప్రాంగణాలను అభివృద్ధి పరచండి

**విజయవాడ ఎమ్ పి కేసినేని శివనాథ్**

**తూర్పు నియోజకవర్గ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించండి**

**- తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు**

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల క్షేమానికి, నగరాభివృద్ధికి విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా నగరంలో క్రీడా ప్రాంగణాలు అభివృద్ధి పరిచి, క్రీడాకారులకు మంచి అవకాశం కల్పించాలని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలపై పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ , తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మరియు శాఖదిపతులతో శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు




కేసినేని శివనాథ్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నగరంలో క్రీడా ప్రాంగణ లను అభివృద్ధి పరచాలని, ప్రతి నియోజకవర్గంలో కనీసం రెండు ఫుట్ కోర్టులను ఏర్పాటు చేయాలని నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము తప్పకుండా సహకరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు ఆ నియోజకవర్గంలో గల కొండ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కృష్ణలంక కరకట్ట, వీధి వ్యాపారస్తుల సమస్యలను తెలిపారు.ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రజల క్షేమానికి, అభివృద్ధి కార్యక్రమాలకు విజయవాడ నగరపాలక సంస్థ ఎప్పుడూ తోడు ఉంటుందని, ఎంపి కేసినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు తెలిపిన సమస్యలను అధికారులు వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, చీఫ్ సిటీ ప్లానర్ జీ వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజనా, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్స్ పి సత్యనారాయణ, పి సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లప్పుడు నిత్య విద్యార్థులుగా నేర్చుకోవాలి

**మూలపాడు పాఠశాల పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్న మెగా పేరెంట్స్ మీట్ లో టిడిపి మండల అధ్యక్షులు రామినేని రాజా**




**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 07 (వార్తా ప్రభ ప్రతినిధి):-** జీవితంలో ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడు నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూ ఎదగాలని సూచించారు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రామినేని రాజా.తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేసి, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మధ్య ఉన్న అంతరాన్ని తొలగించి, విద్యార్థుల్లో మానసిక వికాసానికి దోహదం చేసే సదుద్దేశ్యంతో, రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా తలపెట్టిన మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పంపిన సందేశాన్ని విద్యార్థులకు చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖరరావు, ఎస్ ఎం సి చైర్మన్ కాకి వెంకటేశ్వరమ్మ, గ్రామ సర్పంచ్ భూలక్ష్మి, గ్రామ పిఏసీఎస్ మాజి అధ్యక్షుడు గురజాల సాంబశివరావు, ప్రధానోపాధ్యాయుడు డేవిడ్ రాక్ ఫెల్లర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఎదుగుదలకు అందరూ బాధ్యత వహించాలి

**కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 07 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నంజిల్లా పరిషత్ హైస్కూల్ లో పేరెంట్స్ కమిటీ మీట్ సందర్భంగా వైభవంగా తల్లి తండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు పాల్గొన్నారు.తల్లిదండ్రులను స్వాగత సత్కారంతో ఆహ్వానించారు. తల్లులకి ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి అందించి బాధ్యత వహించాలని కోరారు. వారి చదువుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, చెడు నడవడానికి మరల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలొ గ్రామ పెద్దలు టీడీపీ నాయకులు కౌన్సిలర్లు చనమోలు నారాయణరావు,ఉప్పుతల గోపాలరావు ఇతర గ్రామ పెద్దలు, పేరెంట్స్ కమిటీ చైర్మెన్,ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్, ఎంఈఓ -2 రత్న శ్యామ్ బాబు ఉపాధ్యా యని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రెండు గేదెలు దుర్మరణం



**కలువాయి డిసెంబర్ 07 (వార్తాప్రభ)** మండలంలోని చింతలాత్మకూరు గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. సోంపల్లి నిరంజన్ అనే వ్యక్తి తమకున్న నాలుగు గేదెలను మేతకోసం తోలుకుని వెళ్తుండగా చింతలాత్మకూరు సబ్ స్టేషన్దగ్గర ఎస్ ఎస్ నాగులవెల్లటూరు ఫీడర్ ఎల్టీ లైన్ వెరుబొట్లపల్లి 11 కేవి డమ్మీ లైన్ కి తగలడం వలన వేలాడుతున్న 11 కేవి డమ్మీలైన్ కి కరెంటు రావటం తో షాక్ కొట్టి రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి.అవి పాలు ఇచ్చే గేదెలు అని ఆ రెండు గేదెలు విలువ దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని ఈ ఘటన లైన్ మెన్ మరియు షిఫ్ట్ ఆపరేటర్ నిర్లక్ష్యం వలనే ఈ సంఘటన జరిగిందని సోంపల్లి నిరంజన్ ఆవేదన వ్యక్తం చేసాడు.



నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్.సి కాలనీలో శనివారం కుమార్ సుజాత దంపతుల కుమార్తె శ్రీజ వివాహానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కీసర, **నాగారం, డిసెంబర్, 07:( వార్తా ప్రభ)**

## ఇంటర్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజన పథకానికి నాంది

**● అంతం కాదు ఇది ఆరంభమే ఇక పథకాల అమలు పరంపర.... ● సొంత నిధులతో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో ఉచిత భోజన వసతి సదుపాయం కల్పన ● ఇది ఆరంభమే ... మరికొన్ని పథకాలు చేపడతాం.. ● పశ్చిమ సమగ్రాభివృద్దే లక్ష్యం ● విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజన చౌదరి**

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 7 (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామని పశ్చిమ ఎమ్మెల్యే సుజన చౌదరి అన్నారు. సుజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబేళా సమీపంలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో విద్యాన్నపూర్ణ పథకాన్ని సుజనా చౌదరి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లో తొలిసారిగా కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించే బ్రహత్కర కార్యక్రమానికి సుజనా చౌదరి శ్రీకారం చుట్టారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సుజనా చౌదరి ప్రారంభించారు. ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటనలో భాగంగా ఉర్దూ జూనియర్ కళాశాలను సుజనా చౌదరి సందర్శించి కళాశాల మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థుల గురించి ఆరా తీశారు. 188 మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్న ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థుల అవస్థలు తెలుసుకొని తమ కార్యాలయ ఇన్ చార్జి తో వివరాలు తీసుకుని విద్యార్థులకు మధ్యాహ్న సమయంలో భోజనం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు కళాశాల నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సుజనా విద్యాన్నపూర్ణ పథకాన్ని శనివారం లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులకు భోజనాన్ని సుజనా చౌదరి స్వయంగా వడ్డించారు. ఇక నుంచి ప్రతిరోజు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందుతుందని భరోసా ఇచ్చారు. దీనితో పాటు మరి కొన్ని కళాశాలలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ జూనియర్ కళాశాల అభివృద్ధికి తోడ్పడతానని హామీ ఇచ్చారు. సుజనా ఫౌండేషన్ ద్వారా పశ్చిమ నియోజకవర్గం లో మౌలిక



సదుపాయాలను మెరుగుపరిచి విద్యా, వైద్య రంగాలని అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల్లో తనను గెలిపించిన పశ్చిమ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పశ్చిమాన్ని అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రజల భాగస్వామ్యంతో పశ్చిమాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎం ఎల్ ఏ సుజనా చౌదరి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధులు చక్రధరి దాస్, రామ రాఘవ దాస్, కళాశాల ప్రిన్సిపల్ షేక్ అహ్మద్, డిఎంఇఒ రెడ్డి కూటమి నాయకులు ఎంఎస్ బేగ్, నాగుల్ మీరా, అడ్డూరి శ్రీరామ్, బబ్బూరి శ్రీరామ్, మైలవరపు కృష్ణ, నాగోతి రామారావు, ఏలూరి సాయి శరత్, పైలా సురేష్, రెడ్డిపల్లి రాజు, కత్తెర ప్రదీప్, చింతా బాబి, మంతెన తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ల ద్వారా సర్వే చేసి వ్యర్థాలు పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించండి

**● పారిశుధ్య నిర్వహణలో స్పెషల్ డ్రైవ్స్ ను నిర్వహించండి**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 7 (వార్తా ప్రభ ప్రతినిధి)** డ్రోన్ల ద్వారా వ్యర్థాలు పేరుకుపోయిన ప్రాంతాలను సర్వేలెన్సు చేసి, గుర్తించి, స్పెషల్ డ్రైవ్ ద్వారా తొలగించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో నూతన భవనంలోని మీటింగ్ హాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు సూపర్వైజర్లు మరియు ప్రజారోగ్య సిబ్బందితో పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం లో అన్నారు.ప్రతి సానిటరీ ఇన్స్పెక్టర్ ని పేరుపేరునా అడిగి, వారు విధులు నిర్వహిస్తున్న డివిజన్ ని ప్రాంతాలను తెలుసుకున్నారు. ముందుగా వరదల సమయంలో వారు చేసిన పనితీరును అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పారిశుధ్య నిర్వహణలో సానిటరీ ఇన్స్పెక్టర్ల పాత్ర కీలకమని, ప్రతి ప్రాంతం నీ ప్రాధాన్యతిస్తూ, ప్రజల ప్రతి సమస్యని తీరుస్తూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా ప్రతి వర్కర్ పని చేసేలా చెయ్యడం సానిటరీ ఇన్స్పెక్టర్లకు, ఎంతోఅవసరమని, నగరంలో పారిశుధ్య నిర్వహణకు కావాల్సిన తోపుడు బండ్లు ,సరిపడా వ్యర్థ సేకరణ వాహనాలు దానికనుగుణంగా సౌకర్యాన్ని కల్పిస్తున్నారని,



తద్వారా పారిశుద్ధ్య నిర్వహణను సక్రమంగా చేస్తూ మరోవైపు ట్రేడ్ లైసెన్స్ లు సంపూర్ణంగా వసూలు చేయాలన్నారు.వాహనాలలో వ్యర్థాలను తరలిస్తున్నప్పుడు నల్లటి కవర్తో కప్పి ఉంచి తీసుకెళ్లేలా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. నగరంలో వ్యర్థాలు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, వన్ టైం డ్రైవ్ లో అక్కడున్న వ్యర్థాలను తరలించాలన్నారు. అలా తరచుగా డ్రోన్ల సహాయంతో వ్యర్థాలు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయో గమనించి వన్ టైం డ్రైవ్ నిర్వహించి వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీరు పీ సత్య కుమారి,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ రామ కోటేశ్వరరావు, డాక్టర్ బాబు శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంచార్జ్ వెహికల్స్ ఏసుదాసు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి

**విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొమ్మా సీతారామయ్య జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముందుకి రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలు ధీటుగా నిలబడతాయి. ఆ విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా విద్యార్థులందరూ చదువుల్లో రాణిస్తూనే, క్రీడాల్లో కూడా రాణించాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. విజయవాడ పడమట లంకలోని కొమ్మా సీతారామయ్య జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ హాజరైయ్యారు. ఎంపి కేశినేని శివనాథ్ కి స్కూల్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రైవేట్ స్కూల్స్ లో మాత్రమే వుండే పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయటం చూసి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల తల్లిదండ్రుల ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్యార్థులు-ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల మధ్య ఒక అవగాహన ఏర్పడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేశారని తెలిపారు. విద్యార్థులు విద్యలో రాణించటం ఎంతో ముఖ్యమో, అదే విధంగా క్రీడల్లో కూడా నైపుణ్యం పెంపొందించుకుని రాణించాలి.అందు కోసమే తన సొంత నిధులతో ఎన్టీఆర్ జిల్లాలోని 147 ప్రభుత్వ పాఠశాలల్లోని గ్రౌండ్స్ ను డెవలప్మెంట్ చేస్తున్నట్లు వివరించారు. అలాగే జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు సూచనలతో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకి ఎనిమిది క్రీడలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్ ను త్వరలో అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లోని క్రీడ ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు క్రిస్మస్ నుంచి సంక్రాంతి వరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని మంచి స్థానాల్లో వున్న పూర్వ విద్యార్థులు స్కూల్స్ అభివృద్ధికి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్ జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు మురళీ కృష్ణ, జిల్లా వైద్యాధికారి సుహాసిని, పాఠశాల సెక్రటరీ రాజ్యలక్ష్మీలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సమిష్టి బాధ్యతతో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

**పిల్లల భవిష్యత్తు పట్ల గురువులు బాధ్యత గా మెలగాలి మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో అక్కల గాంధీ**






**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):-** విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటం సమిష్టి బాధ్యత అని,విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం కూడా నేర్పించాలని తెలిపారు జనసేన పార్టీ అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం కొండపల్లి లో వివిధ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏపీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసి దానికి అనుగుణంగా వారిని ప్రోత్సాహించాలన్నారు. ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన చేయాలన్నారు. అప్పుడే సత్ఫలితాలు సాధిస్తామన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల స్థాయి మెరుగు పరిచి మరింత నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవలసిన అవసరమైన చర్యలను విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చర్చించుకోడానికి పేరెంట్స్, టీచర్స్ సమావేశం' సరైన వేదికన్నారు. ఈ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరచడానికి ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కొండపల్లి సెక్టార్ ఎస్సై పాపారావు, స్థానిక కౌన్సిలర్లు, అధ్యాపకులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట డిసెంబర్ 7 (వార్తప్రభ)**మండలం, బూదవాడ గ్రామానికి చెందిన ఆవుల గంగయ్య ఇటీవల అనారోగ్యానికి గురై విజయవాడ ప్రైవేట్ హాస్పటల్ నందు చికిత్స చేయించుకున్నారు.ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందిన వీరు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకోగా విచారించిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 50,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం శాసనసభ్యులు వారి నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పటాపంచుల స్వామి, కుంచపర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న నందిగామ ఏసిపి ఎబి తిలక్



**జగ్గయ్యపేట డిసెంబర్ 7 (వార్తప్రభ)**మండలం తిరుమలగిరి గ్రామంలో వెలసిన స్వయంభూ వల్మీకోద్భవ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని నందిగామ ఏసిపి ఎబి తిలక్, వారి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకి దేవస్థానం వారు స్వాగతం పలుకగా,పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామి వారి అనుగ్రహాని,తీర్థం ప్రసాదాలను వారికి అందించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ సహాయకమీషనర్, కార్యనిర్వహణాధికారి యం.కె.టి.యన్ వరప్రసాద్ మరియు చిల్లకల్లు పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం



**అనుమనముద్రంపేట డిసెంబరు 07 (వార్తాప్రభ)** జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చిరమన లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో "తల్లి తండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం" జరిగింది.ఈ సమావేశానికి ఆ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కె. శ్రీధర్ నాయుడు కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు దాతలు కంచెర్ల శేషయ్య నాయుడి ట్రస్ట్ తరపున హాజరైనారు.తల్లి తండ్రులకు తమ పిల్లల అభ్యసన స్థాయిల గురించి ఉపాధ్యాయు లు వివరించి పిల్లల హెూలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్ట్ లను వారికి సమర్పించారు.తల్లులకు రంగవల్లుల పోటీ తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించ బడినవి.వక్తలు ప్రసంగించిన తర్వాత తల్లి దండ్రులచే ప్రతిజ్ఞ పలికించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద రుచికరమైన భోజనం విద్యార్థులకు తల్లిదండ్రులు ఆహ్వానితులకు సర్వ్ చేయబడింది.అనంతరం సభ ముగిసింది.

# మట్టిలో మాణిక్యాలు ఉండేది ప్రభుత్వ పాఠశాలల్లోనే- ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్

● పిల్లల విద్యా ప్రమాణాలు పెంచడం కోసం నారా లోకేష్ కృషి చేస్తున్నారు ● చదువు సంస్కారం ఉన్నవారే జీవితం లో పైకి ఎదుగుతారు ● నేటి బాలలే....రేపటి పౌరులని తల్లిదండ్రులు గుర్తించాలి ● పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి ● జి.కొండూరులో మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**జి.కొండూరు,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పాఠశాలల్లోనే మట్టిలో మాణిక్యాలు ఉంటారని,వారికి సరైన రీతిలో విద్యను అందిస్తే దేశం గర్వించేలా ఎదుగుతారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఒకేరోజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ విచ్చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జి. కొండూరు జడ్పీ పాఠశాలలో చదివి కలెక్టర్ అయిన వారు, ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. ప్రపంచ జనాభాలో అత్యధిక జనాభా కలిగిన భారతదేశం ప్రపంచంతో పోటీ పడుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల విద్యాప్రమాణాలు పెంచడంకోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రయత్ని స్తున్నారని తెలిపారు.చదువు సంస్కారం ఉన్నవారు జీవితములో పైకి ఎదుగుతారని, నేటి బాలలే రేపటి పౌరు లని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. వారానికో నెలకో ఒకసారి స్కూలుకి వచ్చి తమ పిల్లల మంచి చెడ్డలు,వారి నడవడిక,చదువు గురించి వాకబు చే యాలని తల్లిదండ్రులకు సూచించారు. పాతకాలంలో స్ఫూర్తిదాయకమైన జాతీయ నాయకులు, మహనీయుల గురించి పిల్లలకు చెప్పేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నతమైన చదువులు చదివేది గ్రామీణ ప్రాంతం విద్యార్థులేనని అన్నారు.మంచి వారితో స్నేహం ఎప్పుడూ మంచిగానే ఉంటుం దని చెడు స్నేహాలతో జీవితాలు పాడవు తాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల స్థాయి మెరుగు పరిచి మరింత నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవలసిన చర్యలను, విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చర్చించుకోడానికి పేరెంట్స్, టీచర్స్ సమావేశం' సరైన వేదికన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో విజన్ 20- 20 పేరుతో హైదరాబాదు ను సాఫ్ట్వేర్ రంగంలో అభివృద్ధి చేశారని, ఇప్పుడు విజన్ 20-47 లక్ష్యంతో ముందుకు వెళుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో విద్యార్థులు సరైన పాత్ర పోషించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ, ఏఎంసి మాజీ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ప్రసంగించారు. మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ శాసనసభ్య లు వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేర కు డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తు న్నామని తెలిపారు.మెగా పేరెంట్స్ -టీచర్స్ సమావేశం' ఒక పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశంలా నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థు లకు ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో సమగ్ర విద్యా ప్రగతి పత్రాలు,ఆరోగ్య రికార్డుల ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ముగ్గుల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు.

**విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ:** మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం సందర్భంగా కొండేటి నాగేశ్వరరావు- అన్నపూర్ణమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు కొండేటి శ్రీనివాసరావు, కొండలరావు భోజనం ప్లేట్లు వితరణగా అందజేశారు.ఈ భోజనం ప్లేట్లను ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్, సిహెచ్.వెంకటేశ్వర్లు,మొదటి మండల విద్యాశాఖ అధికారి పి. వి. నరసింహా రావు, రెండవ మండల విద్యాశాఖ అధికారి వీరాస్వామి,గ్రామ సర్పంచ్ మండల అరుణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పజ్జూరు మంగేశ్వరరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, పజ్జూరు రామకృష్ణ (లాయర్), పటాపంచల నరసింహారావు, అంకెం సురేష్, వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో విద్యాబోధన జరగాలి

● విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి
● టీచర్స్ - పేరెంట్స్ ఆత్మీయ సమావేశంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి. వారిని ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమిష్టిగా బాధ్యత తీసుకోవాలని ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కోరారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లిపాక శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన మెగా పేరెంట్స్ – టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే సౌమ్య పాల్గొని ప్రసంగించారు. ముందుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పంపిన సందేశాన్ని సమావేశంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన చేయాలని సూచించారు. ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారేనన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన చేసినప్పుడే సత్ఫలితాలు సాధ్యమవుతాయని ఆమె స్పష్టం చేశారు. పాఠశాలల అభివృద్ధికి,విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరిచేందుకు తీసుకోవలసిన చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చర్చించుకోవడానికి 'పేరెంట్స్ – టీచర్స్ సమావేశం సరైన వేదికని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానికులు,గ్రామ పెద్దలు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్య స్వామి ఆలయం పూజలు నిర్వహించిన పంతం సందీప్




**కాకినాడ రూరల్,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** శ్రీ సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో గల ఇంద్రపాలెం, గొర్రిపూడి,తమ్మవరం గ్రామాల్లో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ తనయుడు పంతం సందీప్

# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తు లైన్ లు పునరుద్ధరణ



**విస్సన్నపేట,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో లయన్స్ క్లబ్ దగ్గర చెరుకు లారీ స్తంభానికి ఢీకొనటంతో ట్రాన్స్ఫార్మర్ వైర్లు తెగిపోవడం జరిగిందని విద్యుత్ శాఖ ఏఈ విజయభాస్కర్ తెలిపారు. ప్రజలకు విద్యుత్తు సరఫరా యుద్ధ ప్రాతిపదికన అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

# స్వర్గీయ ఎస్ బాల మల్లేశం యాదవ్ కి ఘన నివాళి




**కరీంనగర్,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** కరీంనగర్ జిల్లా కేంద్రం, గణేష్ నగర్, బద్దం ఎల్లారెడ్డి భవన్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఎస్ బాల మల్లేశం యాదవ్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ నేత భేరి రామచంద్రర్ యాదవ్ మాట్లాడుతూ సంఘానికి ఎంతో కృషి చేసిన బాల మల్లేష్ ఏ లోకంలో ఉన్న వాళ్ళ ఆత్మ శాంతించాలని భగవంతుని వేడుకునీ, శ్రద్ధాంజలి తెలిపారు. కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ అధ్యక్షత వహించారు. సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ బాల మల్లేశం యాదవ్ గత కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో హఠాత్ గ మరణించిన సందర్భంగా వారికి ఈరోజు సంతాప సభ ఏర్పాటు చేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్, రాష్ట్ర కార్యదర్శి కదారి ఐలయ్య లు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ముఅశోక్ యాదవ్ మాట్లాడుతూ స్వర్గీయులు బాల మల్లేష్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపక వృత్తిదారుల సంఘం లో రాష్ట్ర నాయకులుగా పనిచేస్తూ అనేక సేవలు చేశారనీ, ఆయన లేని లోటు సంఘానికి తీరనిలోటు అని ఆవేదన వ్యక్తం చేస్తూ వారికి పూలమాలవేసి సంతాపం తెలిపి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షులు సందన వేణి ప్రసాద్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జంగం కొమురయ్య యాదవ్, మండలాధ్యక్షులు రాజు యాదవ్ , దానవీని రమేష్ యాదవ్, రాజు యాదవ్, ఐలయ్య యాదవ్, బి పరశురాములు యాదవ్, రాములు యాదవ్, రాజన్న యాదవ్, గనివేని రాములు యాదవ్, వెంకటేష్, జంగ శంకర్ యాదవ్, నన్న వేణి కొమురయ్య యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

● ప్రభుత్వ ఆసుపత్రిని ఆగస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ బాలకృష్ణ



**నందిగామ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు సరైన ఆహారం,సత్వరమే వైద్యం అందజేయాలని నందిగామ రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ కే బాలకృష్ణ హాస్పిటల్ అధికారులను ఆదేశి ంచారు. శనివారం ఆర్డీవో బాలకృష్ణ పట్టణం లోని దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా హాస్పిటల్ నందు ఓపి పేషెంట్లు, మె-యిల్ వార్డు, చిల్డ్రన్ వార్డు,ఫిమేల్ వార్డు, పి పి యూనిట్ మరియు ల్యాబ్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వైద్యులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సొసైటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు,హాస్పిటల్ సూపరింటెండెంట్ సత్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# యూపీ స్కూల్ ఆత్మీయ సమావేశంలో వీరస్వామిన్



**నందిగామ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** శనివారం మండల పరిధిలోని కంచల గ్రామం అప్పర్ ప్రైమరీ స్కూల్లో జరిగిన ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వీరంగ వీరస్వామిన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దేశ పూర్వక ప్రయత్నంతోనే లక్ష్య సాధన

● రాపిడో వ్యవస్థాపకులు రిషికేష్ ● ఘనంగా యార్లగడ్డ శ్రీరాములు ధార్మిక ఉపన్యాస కార్యక్రమం ● రిషికేష్ తో సమావేశమైన యంగ్ ఇండియన్స్ ప్రతినిధి బృందం



**విజయవాడ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** లక్ష్యాన్ని చేరుకోవటానికి ఉద్దేశపూర్వక ప్రయత్నం అవసరమని రాపిడో వ్యవస్థాపకులు రిషికేష్ ఎస్ ఆర్ అన్నారు. లోతైన స్వీయ-పరిశీలన, వ్యక్తిగత. వృత్తిపరమైన సమతుల్యత, నిరంతరం నేర్చుకోవడం వంటి అంశాల ఆలంబనగా లక్ష్య సాధన సుసాధ్యమన్నారు. వ్యక్తుల ప్రయోజనాన్ని విస్తరించేలా పరస్పర సహకార నెట్వర్క్లను అభివృద్ధి చేయటం ప్రస్తుతం అత్యంత చాలా కీలకంగా మారిందన్నారు. మా లక్ష్మి గ్రూపు, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ సంయిక్త నిర్వహణలో "ద పవర్ ఆఫ్ పర్పస్ - హౌ ఇంపాక్ట్ ఈజ్ డ్రైవింగ్ ప్రమ్ ద ప్రంట్ సీట్ " అంశంపై నిర్వహించిన యార్లగడ్డ శ్రీరాములు 21వ ధార్మిక ఉపన్యాస కార్యక్రమానికి రిషికేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. తెలుగు మూలాలు కలిగిన రిషికేష్ మరో ఇద్దరు తెలుగు వారితో కలిసి రాపిడో పేరిట టూవీలర్ టాక్సీలను ప్రవేశపెట్టి ప్రపంచ వ్యాప్తంగా తనదైన ప్రత్యేకతను అపాదించుకున్నారు. రిషికేష్ మాట్లాడుతూ రాపిడో ఉన్నతి వెనుక ఎన్నో అటు పోట్లు ఉన్నాయని, ప్రతి సంక్షోభాన్ని అధిగమించడంలో ఎంతో నేర్చుకున్నామని వివరించారు. చేపలు పట్టలేని మత్స్యకారుడు వలలను చక్కదిద్దినట్లు ప్రపంచాన్ని విభిన్నంగా చూడటానికి ప్రయత్నించటంతోనే, విజయం చేరువ అయ్యిందన్నారు. సమస్యలను ప్రతికూలంగా కాకుండా అవకాశంగా తీసుకున్నామని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిన ప్రతిసారీ కొత్త తరం కంపెనీలు పుట్టుకొచ్చిన చరిత్ర నుండి తమ పయనం సాగిందని తెలిపారు. యువత భిన్నంగా అలోచించటం నేర్చుకోవాలని, అచరణలో అసాధ్యం అంటూ ఏదీ లేదని పేర్కొన్నారు. కొత్తదనాన్ని స్వాగతించవలసి వచ్చినప్పుడు ఆటంకాలు అనివార్యమని, ఇబ్బందులు రావని భావించటమే తప్పని రిషికేష్ తెలిపారు. తాను ప్రతి ఒక్కరికీ ఒక్క విషయం నిర్దేశిస్తానని, తొలుత లక్ష్యాన్ని గుర్తించి, చర్య, ప్రతి చర్యలను సమన్వయం చేసుకోగలిగితే విజయం తప్పక సిద్దిస్తుందన్నారు. మాలక్ష్మి గ్రూపు వ్యవస్థాపకులు, ధర్మవంత నేచర్ ఆర్క్ సహ వ్యవస్థాపకులు యార్లగడ్డ హరిశ్చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నూతన మార్గాన్ని ఎంచుకుని విజయం సాధిచటం వెనుక రిషికేష్ సమర్ధత ఎంచదగినదన్నారు. ఉన్నత లక్ష్యాలతో ప్రతి సంవత్సరం యార్లగడ్డ శ్రీరాములు ధార్మిక ఉపన్యాసాన్ని విజయవాడలో నిర్వహిస్తూ కొత్తతరం పారిశ్రామిక దిగ్గజాల ప్రసంగాలతో యువతకు ప్రేరణ కలిగితస్తున్నామన్నారు. ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ అధ్యక్షుడు అచార్య ఎంఎల్ ఎస్ దేవకుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, గౌరవ కార్యదర్శి అచార్య ఎవి నరేష్ కుమార్ , డాక్టర్ వి పాండురంగారావు, మాలక్ష్మి సంస్థల డైరెక్టర్ డాక్టర్ తేజస్విని యార్లగడ్డ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, నగర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత దివంగత యార్లగడ్డ శ్రీరాములు చిత్రమపటానికి ఆహ్వానితులు పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. సమావేశం అనంతరం భారత పరిశ్రమల సమాఖ్య అనుబంధ సంస్థ యంగ్ ఇండియన్స్ అమరావతి చాప్టర్ చైర్మన్ డాక్టర్ భావన్ చంద్, సహా చైర్మన్ హరి కృష్ణ, అన్వేష్, రాజేష్ తదితరులు రిషికేష్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వ్యాపార అవకాశాలు, ఉపాధి కల్పన తదితర అంశాలపై వీరు చర్చించారు.

# చంద్రబాబు ఆలోచనలతో ఏపీలో మోడల్ విద్యావ్యవస్థ

● విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువల పై పాఠాలు
● మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** ఏపీలో విద్యా వ్యవస్థను మెరుగు పరచాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు తన ఆలోచనా విధానాలతో రాష్ట్రంలో మోడల్ విద్యా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారని, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు.. "మెగా పేరెంట్స్ - టీచర్స్" మీటింగ్ లో భాగంగా గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు ముండ్లపాడు గ్రామంలోని ఉన్నత పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో ముఖ్య అతిధిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టుగా ఉందని, సమాజంలో ఎవరూ ఏ వృత్తి చేపట్టినా, వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, జాతిపిత మహాత్మా గాంధీజీ చెప్పినట్లు విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని ఎన్డీయే ప్రభుత్వం బలంగా నమ్ముతోందని, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి విజనరీ ఆలోచనలతో మన విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉండేలా ఆంధ్ర మోడల్ తీసుకొస్తున్నామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిందని, ఆరునెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తుందని, మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నామని, విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువల పై కూడా పాఠ్యాంశాలు రూపొందిస్తున్నామని, మన పేరెంట్ - టీచర్స్ సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించటం ఒక చరిత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ, లక్ష్మీదేవి, మండల ఎం.ఈ.ఓ లు కావడి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, పార్టీ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, మార్తాల సుబ్బారెడ్డి, సర్పంచ్ కడియం శేషగిరి, మరియు విద్యా కమిటీ చైర్మన్లు, నాయకులు, కౌన్సిలర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# హాస్పిటల్ అభివృద్ధికి సహకరించండి

● ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు



**నందిగామ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** శనివారం దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ఏసీబీ తిలక్ ను కలిసి ఆసుపత్రిలోని సమస్యల గురించి చర్చించారు. 24/7 రోగులకు సహాయపడే విధంగా, వైద్యులకు సమాచారం అందజేసే విధంగా ఇద్దరు కానిస్టేబుళ్లను ఏర్పాటు చేయాలని ఏసీబీ ని నాగేశ్వర రావు కోరారు. అదేవిధంగా హాస్పిటల్ కి వచ్చి ప్రజల కోసం తాగునీరు అందించే విధంగా ఆరవ ప్లాన్లు ఏర్పాటు చేయాలని నాగేశ్వరావు కోరారు.

# విద్యార్థుల విద్యాపురోగతిపై తల్లిదండ్రుల పర్యవేక్షణ బాధ్యత వహించాలి



**కోడూరు,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డల ప్రవర్తన పట్ల పరిశీలన విద్యా పురోగతిపై పర్యవేక్షణ బాధ్యత వహించాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆలా వెంకటరమణ అన్నారు. శనివారం కోడూరు శివారు స్వతంత్ర పురం జిల్లా పరిషత్ పాఠశాల నందు మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చెడు స్నేహాల బారిన పిల్లలు పడకుండా తల్లిదండ్రులు నియంత్రించాలని తెలిపారు. అనంతరం విద్య క్రీడలలో విజేతలగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండలం ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, తహసిల్దార్ శ్రీను నాయక్, ఎస్సై చాణిక్య, వైద్యాధికారిణి శిరీష, విద్యా కమిటీ సభ్యులు కూటమినేతలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సోదరులకు అండగా ఉంటాం

● ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** నాయిబ్రాహ్మణ సోదరులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్,శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు.శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో రాయల శ్రీనివాసరావు అధ్యక్షతన నూతనంగా ఏర్పడిన నందిగామ నాయి బ్రాహ్మణ సంఘ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే,విప్ తంగిరాల సౌమ్యను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు అన్నవరపు గణపతి రావు, ఉపాధ్యక్షులు వినుకొల్లు నరసింహారావు తదితర నాయి బ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయాలి



**పోదూరు,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్' పోదూరు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతలగరువులో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, గ్రామస్థులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో యం. పి.టి.సి విప్పర్తి శారద, వైస్ ప్రెసిడెంట్ కడలి లోహి దాసు, ఉపాధ్యాయుడు వీరవల్లి బాలాజీ,యస్.యం.సి చైర్మన్ బొంతు వీరాంజనేయులు, వార్డు మెంబర్ జి.లోకేష్ లు పాల్గొని ప్రసంగించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థులు మరియు విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** మైనార్టీలు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాలను శాఖ మంత్రి కొలశ పార్థసారథి చెప్పారు. స్థానిక ఎమ్, ఆర్, అప్పారావు కాలనీలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ కు శనివారం మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా క్రిస్టియన్ అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించిందన్నారు. అన్నారు ఎమ్, ఆర్,అప్పారావు కాలనీ అభివృద్ధికి రూ,50 లక్షలు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. క్రిస్టియన్ సంక్షేమానికి వారి అభివృద్ధికి జెరుసలేము యాత్రకు విదేశీ విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించిందని, దాన్ని క్రిస్టియన్ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని దానికి కావలసిన నావంతు సహాయ సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. గతంలో 255 చర్చిలకు బడ్జెట్ కేటాయించింది తెలుగుదేశం ప్రభుత్వమేనని, గతంలో క్రిస్టియన్ సోదరులకు అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఇచ్చింది నారా చంద్రబాబునాయుడే నాని మంత్రి తెలిపారు. భవన నిర్మాణాన్ని వచ్చేయడానికి పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. . అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు కాలనీ పెద్దలు ఫాస్టర్స్ , ఇళయరాజా, రమేష్, తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు.. పాఠశాలల నుండే ప్రారంభం : ఎమ్మెల్యే రాము

● మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే.. పూర్వ విద్యార్థులైన సోదరీమణులతో కలిసి.. ఏ.కె.టి.పి బాలికల ఉన్నత పాఠశాలలో సందడి చేసిన ఎమ్మెల్యే రాము







**గుడివాడ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు పాఠశాలల నుండే ప్రారంభం అవుతాయని.. అలాంటి చదువు ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం ఉదయం స్థానిక కాకర్ల వీధిలోని ఏ.కె.టి.పి మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువు అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన అవసరమని.. అలాంటి విద్యను పూర్తిస్థాయి వసతులతో ప్రతి ఒక్కరికి సంపూర్ణంగా అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా వికసిత్ ఆంధ్ర 2047లో భాగంగా జిల్లా స్థాయిలో ఇటీవల నిర్వహించిన వివిధ పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే రాము అభినందించారు. అలాగే పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే రాము సమకూర్చిన నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ, హెచ్ఎం ఉమామహేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ గుదే లక్ష్మి రంగనాయకమ్మ, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, అల్లాడ శ్రీనివాస్, మరీదు కరుణ, మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మి, డిస్టిక్ ఆర్బిఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి శ్వేత, బాపూజీ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు జి.జె.డి ప్రిన్స్, ఏకేటిపి పాఠశాల అధ్యాపకులు మరియు విద్యార్థినీల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**బేతవోలు హై స్కూల్ లో.. :** శనివారం బేతవోలు హై స్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వ వారు నిర్వహించిన పేరెంట్స్ ఈవెంట్ లో విద్యార్థులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి వారికి స్కూలు యాజమాన్యం ద్వారా కె జి ఎన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్ ఎం అలీ బహుకరించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ మేనేజర్ దుర్గ ప్రసాద్, మెరుగు మాల బ్రహ్మయ్య మరియు అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కన్నుల పండుగగా షష్టి కళ్యాణ మహోత్సవం..





**మోపిదేవి: అవనిగడ్డ:డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో షష్ఠి కళ్యాణ్ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. మార్గశిర శుద్ధ షష్టి శనివారం ఉదయం 6 గం సమయంలో ప్రాతఃకాల అర్చనలు, గోపూజ , నిత్య హోమము , బలిహరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ వల్లీ దేవసేన అమ్మ అమ్మవార్లతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం, వేలాదిగా తరలి వచ్చిన భక్తుల కోలాహలం మధ్య ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపారు.కళ్యాణ మహోత్సవంలో వందల మంది దంపతులు కంకణదారులై బాగస్వామ్యులు కాగా దేవాలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగ పుట్టలో పాలు పోసి స్వామివారు అమ్మవార్లను రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు నేతృత్వంలో ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కేటాయించాలి

● రాజ్యసభ మెంబర్ మందాడి అనిల్ కుమార్ యాదవ్ కి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ వినతి



**హైదరాబాద్,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** రాజ్యసభ మెంబర్ మందాడి అనిల్ కుమార్ యాదవ్ గని మర్యాదపూర్వ కంగా కలిసి తెలంగాణ రాష్ట్రం లో బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్ కల్పించాలని అన్ని కులాలకు వెనుకబడిన వర్గాలకు విద్య, వైద్యం, రాజకీయం, ఉద్యోగాలలో మరియు అన్ని రంగాలలో బీసీ రిజర్వేషన్ కోటాను అమలు చేయాలని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అన్ని వెనుకబడిన వర్గాలకు రాజకీయవాటా కల్పించాలని, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇప్పటికీ యాదవులకు బీసీలకు సముచిత స్థానం దక్కట్లేదు అని భేరి అన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది యాదవులు బీసీలు పార్టీకి పనిచేస్తూ ఉన్నారనీ,, పార్టీని నమ్ముకుని ఉన్నారు. వారికి నామినేట్ పదవులు ఇవ్వాలని బీసీ ఐక్యవేదిక తరపున ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాం అని అన్నారు.చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అందేలా కుమార్ యాదవ్, రాజేందర్, మరియు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16 నుండి ధనుర్మాస మహోత్సవములు..

● ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము, ఈ.వో. గోపాలరావు..



**గుడివాడ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** గుడివాడ, పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక ధనుర్మాస మహోత్సవములు ఈనెల 16వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు అత్యంత వైభవముగా నిర్వహించనున్నట్లు, ఈ మేరకు ధనిర్మాస ఆహ్వాన పత్రికను గుడివాడ శాసనసభ్యులు వెనిగళ్ళ రాము చేతులమీదుగా ఆలయ కార్యనిర్వహణాధికారి కందులు వేణుగోపాలరావు ఆవిష్కరించారు. ఈ ధనుర్మాస కార్యక్రమమునకు గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని శ్రీ స్వామివారి కరుణాకటాక్షములు పొందవలసిందిగా కోరారు. ప్రధానంగా జనవరి 10వ తేదీ ముక్కోటి ఏకాదశి వైకుంఠ ద్వార దర్శనం మరియు 13వ తేదీ శ్రీ గోదా శ్రీనివాస కళ్యాణం సందర్భంగా భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించి తరించవలసినదిగా పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే వనమాడి అవినీతిపై పవన్ దృష్టి పెట్టాలి

● కాకినాడ పోర్టులో కార్మికులకు, వ్యాపారులకు భరోసా కల్పించాలి ● మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి



**కాకినాడ, డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ఎమ్మెల్యేగా గెలిచి ఆరు నెలలు అవుతున్నా కాకినాడలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోగా తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కాకినాడ పోర్టులోని రేషన్ బియ్యం అక్రమ రవాణాలో తన పేరును ప్రస్తావించి పోర్టు కార్మికులకు, వ్యాపారులకు తీరం నష్టం తీసుకొస్తున్నారని తెలిపారు. శనివారం మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి విలేకరులతో సమావేశం అతని స్వగృహంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ద్వారంపూడి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అత్యంత అవినీతి ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి మాత్రమేనని ద్వారంపూడి విమర్శించారు. ప్రతి చోట కమిషన్ తీసుకుంటూ అందరి వ్యాపారస్తులు దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న కొండబాబు అవినీతి చేస్తూ తనపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా చేసిన సమయంలో పోర్టులో రాష్ట్రంలోనే మిగతా అన్నిటికంటే లాభాల బాటలో నడిపించి పోర్టు కార్మికులకు మంచి పని దొరికే విధంగా చేసి చేసినట్లు చెప్పారు. ఎగుమతి దిగుమతి దారులకు అన్ని సదుపాయాలతో ఏర్పాట్లు చేశామని అందువల్ల కాకినాడ పోర్టు దేశంలో అగ్రభాగంలో ఉందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో తనపై ఉన్న వ్యక్తిగత ద్వేషంతో కాకినాడ పోర్టు ప్రతిష్టను ప్రపంచంలోనే అత్యంత అవినీతి పూర్తిగా చూపించడం తనకు చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమిలో ఉన్న నేతలు గమనించి కొండబాబు అవినీతిని అరికట్టి కాకినాడ పోర్టుని ముందంజలో ఉంచాలనే తన కోరికని ద్వారంపూడి అన్నారు. కాకినాడలో వనమాడి చేస్తున్న అవినీతిని వివరాలను పవన్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. టిడిఆర్ బాండ్ల విషయంలో జారీ చేసిన విషయంలో అన్ని నిబంధనలను అనుసరించే వాటిని ఇచ్చామన్నారు. ఈ సమావేశంలో కాకినాడ వైసీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, మాజీ కార్పొరేటర్ నల్లబిల్లి సుజాత, సంగాని నందం, మళ్ళ కిషోర్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు..





**గుడివాడ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** పట్టణం గౌరీ శంకర్ పురం లో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం నందు ఉపాలయమైన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర షష్టి మహోత్సవములు సందర్భంగా శుక్రవారం ఉ॥ 9గం॥ నుంచి శ్రీ స్వామి వారిని అమ్మవార్లను పెండ్లి కుమారుని పెండ్లి కుమార్తెలుగా చేయుట మరియు సా॥ 6గం॥ నుండి శ్రీ విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం వంటి కార్యక్రమంలో ఆలయ అర్చక స్వామి వారిచే నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కందులు వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు. అలాగే శనివారం ఉదయం శ్రీ స్వామి వారి షష్టి మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించుచున్నందున గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు శ్రీ స్వామి వారిని దర్శించుకుని నాగులు పుట్టలో పాలు పోసి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందవలసినదిగా గోపాలరావు కోరారు.

## రాష్ట్ర అభివృద్ధి...ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే రాము



**గుడివాడ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలం గుంట కోడూరు గ్రామంలో 10 లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్లను ఏపీ సి.డబ్ల్యు.సి చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం ప్రారంభించారు. అనేక ఏళ్ల తర్వాత గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినందుకు ఎమ్మెల్యే రాముకు ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా గుడివాడలో అభివృద్ధి పనులు జరిగేలా శక్తి వచ్చిన లేకుండా పనిచేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని మండలాలు మరియు గుడివాడ పట్టణ అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో సహకరిస్తున్నారని.. ప్రజల తరపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, ఎండిఓ విష్ణు ప్రసాద్, పంచాయతీరాజ్ ఏ.ఈ. సూరిబాబు, గ్రామ సర్పంచ్ అంగడాల భారతి, గుంటా కోడూరు టిడిపి నాయకులు అంగడాల వీర్రాజు, అంగడాల శ్రీను, ఎంపీటీసీ అంగడాల రామాంజనేయులు, అక్కల రామాంజనేయులు, బండి భూషణం, వీర్ల రాజేష్, తుమ్మపూడి పవన్, కోటే నిరీక్షణ రావు, మద్దాల యేసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## 6వరోజు "మీకోసం మీ వెనిగండ్ల" ఉదయపు పర్యటనలు..

**గుడివాడ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన.. ప్రజా సమస్యలపై గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిర్వహిస్తున్న "మీకోసం మీ వెనిగండ్ల" ఉదయపు పర్యటనలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. శనివారం ఉదయం సత్యనారాయణపురం, బస్టాండ్ సెంటర్, మెయిన్ రోడ్ లలో ద్విచక్ర వాహనంపై పర్యటించిన ఎమ్మెల్యే రాము.. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా పలు ప్రాంతాల్లో సమస్యలకు కారణం అవుతున్న వారినీ ఎమ్మెల్యే రాము సున్నితంగా హెచ్చరించారు. మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి సూచించారు. తన దినచర్యలో ఉదయపు పర్యటనలు కూడా భాగంగా కొనసాగిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

## మరోసారి జాతీయ స్థాయి ఉత్తమ విద్యాసంస్థ అవార్డు పొందిన గుడివాడ విద్యావికాస్




**గుడివాడ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** విద్యా రంగం లో సుమారు ఐదు దశాబ్దాలుగా గుడివాడ, గుడ్లవల్లేరు పరిసర ప్రాంతాలలో కామర్స్ లెక్చరర్ ఎం.ఎస్.ఆర్ గా సుపరిచితులైన ముప్పాళ్ళ సుబ్బారావు ఆధ్వర్యం లో గత 33 సంవత్సరాలుగా గుడివాడలో ఉన్నత విద్యా సంస్థగా భాసిల్లుతున్న విద్యావికాస్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ ట్రైల్ బ్లేజర్ అవార్డును దక్కించుకున్నది. విద్యా సంబంధ విషయాలపై బ్రెయిన్ ఫీడ్, హైదరాబాద్ హైటెక్స్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కాన్ఫరెన్స్ నందు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. విద్యా వికాస్ చిన్నారుల తల్లితండ్రుల ప్రోత్సాహ ప్రేరణలతో, నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల కృషితో సాధించిన ఈ అవార్డు వారికే అంకితమని తెలియజేయటానికి మెమెంతో సంతోషిస్తున్నామని విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు తెలియజేశారు.

## వైభవంగా షష్టి మహోత్సవం



**కృత్తివెన్ను,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం గరిశ పూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం నందు షష్టి మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. స్వామివారి ఆలయాన్ని మరియు ఆలయ ప్రాంగణాన్ని అంగరంగ వైభవంగా అలంకరించారు. గరిశ పూడి సర్పంచ్ నాగిడి నాగర్జున సతీ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించరు తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈరోజు ఉదయం నుండే చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులంతా ఆలయానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## శుభోదయ కు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు







**గుడివాడ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** ఉన్నత విలువలతో సరికొత్త ప్రణాళికలతో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దటమే ధ్యేయంగా నడపబడుతున్న ఉన్నత విద్యా సంస్థ శుభోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జాతీయస్థాయిలో ఉత్తమ విద్యాసంస్థగా స్కూల్ ఎక్సెలెన్స్ అవార్డు గెలుచుకుంది. బ్రెయిన్ ఫీడ్ టెక్ ఎక్స్ హైదరాబాద్ సంస్థ ప్రత్యేకంగా హైటెక్స్ ప్రాంగణంలో నిర్వహించిన కాన్ఫరెన్స్ నందు ఈ పురస్కారాన్ని పాఠశాల ప్రిన్సిపల్ సజ్జ అనిల్ కుమార్ కు ప్రధానం చేశారు. ఈ అవార్డుతో ఉన్నత విద్యా సంస్థకు అత్యున్నత పురస్కారం లభించినట్లు అయ్యింది. తమ పిల్లల విద్యా భవిష్యత్తు శుభోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉన్నతంగా ఉంటుందని నమ్మిన తల్లిదండ్రులకు నమ్మకం ఈ అవార్డు ద్వారా మరోసారి నిరూపితమైంది.

## జాతీయ స్థాయి ఉత్తమ విద్యాసంస్థ అవార్డు పొందిన -వికాస్‌రెయిన్‌బో

**గుడివాడ,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** జాతీయ స్థాయి ఉత్తమ విద్యాసంస్థ అవార్డును వికాస్‌రేయి-న్‌బో స్కూల్ అధినేత పుట్టి రామచంద్రశేఖర్ బ్రెయిన్ ఫీడ్ ఈటి టెక్ఎక్స్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ట్రైల్ బ్లేజర్ అవార్డును హైదరాబాద్‌లో అందజేసినట్లు వికాస్‌రేయిన్‌బో అధినేత రామచంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యారంగంలో దశాబ్దాలుగా గుడివాడ, పరిసర ప్రాంతాలలో ఉన్నత విద్యా సంస్థగా వికాస్‌రేయిన్‌బోపేరును సొంతం చేసుకుందన్నారు.

## స్వాములకు భవానీలకు సద్ది ఏర్పాటు



**కృత్తివెన్ను,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల పరిధిలోని సీతనపల్లి మెయిన్ సెంటర్ నందు జాతీయ రహదారి సమీపంలోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద స్వామి మాల మరియు భవాని మాల ధరించిన దీక్షాపరులకు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ, దాతల సహకారంతో ప్రతిరోజు సద్ది కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య దంపతులు శనివారం అయ్యప్ప స్వామి ఆలయం వద్ద సద్ది ఏర్పాటు చేశారు. దీక్ష చేపట్టిన మాలధారులు సద్ది స్వీకరించి దాతల కుటుంబ సభ్యులకు ఆశీస్సులు అందజేశారు.

## పాఠశాలల్లో పండుగ వాతావరణం

● పిల్లల బంగారు బౌషత్ కోసం బడి వైపు ఒక అడుగు





**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కానుమోలు జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లల బంగారు బౌషత్ కోసం ం బడి వైపు ఒక అడుగు కార్యక్రమం హైస్కూల్ హెచ్ ఎం పద్మజ అధ్యక్షతన వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లితండ్రులు , ఎస్ ఎం సి చైర్మెన్ , వైస్ చైర్మెన్ , సర్పంచ్ ఏనికేపల్లి సీతమ్మ , చలమలశెట్టి రమేష్ బాబు , వీరమాచినేని సత్యప్రసాద్ , మాజీ సర్పంచ్ లు దన్నే దుర్గారావు , పూర్వ విద్యార్థులైన లయన్ నందూరి సత్య వేంకటేశ్వర శర్మ, లయన్ తాడి రంగారావు, కాటుమాల గిరి, యాజ్ఞవరపు సీతారాములు, చెడుగొండి శివశంకర్, రొంటే సీతారామస్వామి, మాడుగుల శ్రీను, రెడ్డి శ్రీను, పి డి రామచంద్రుడు హాజరై వారి అనుభవాలను తెలియపరచినారు. విధ్యార్థుల ప్రగతిని ప్రధానోపాధ్యాయులు పద్మజ పాటశాల ప్రగతిని, పాటశాలలో జారుగు వివిధ కార్యక్రమాలను నివేదించారు. ఈ కార్యక్రమములో చిన్నారుల చే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, తల్లులకు రంగవల్లుల పోటీలు, తండ్రులకు, పూర్వ విద్యార్థులకు టగ్ ఆఫ్ వార్ వంటి వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కాగా బడి వైపు ఒక అడుగు కార్యక్రమం బాపులపాడు , రేమాల్లె, ఆరుగోలను, వీరవల్లి, జ్యోతి నగర్ తదితర చోట్ల వైభవంగా నిర్వహించారు.

## పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం..

● దాతలను సన్మానించిన ఉపాధ్యాయులు



**గన్నవరం,డిసెంబర్ 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతల సహకారం ఎంతో అవసరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం కేసరపల్లి శివారు వెంకట నరసింహ పురం లో ఎంపీపీ స్కూల్లో పలు అభివృద్ధి పనులకు సహకారం అందించిన దాతలు కెళ్ల రాం ప్రసాద్, కెళ్ల రాజేష్, వారి తల్లి విజయలక్ష్మి లను సన్మానించారు. పాఠశాలలో తాగునీటి కోసం చిన్న వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసేందుకు పదివేల రూపాయలు కావాలని ఉపాధ్యాయులు అడగ్గా రాంప్రసాద్ ఇవ్వడానికి అంగీకరించారు. పిల్లలకు అవసరమైన సదుపాయాల కల్పనకు ఎప్పుడూ ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జాస్తి విజయ, ఉపాధ్యాయులు, పెద్దలు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించండి -సోల రాఘవరాజు



**జి.కొండూరు డిసెంబరు 07 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఉపాధ్యాయ సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించవలసినదిగా పి ఆర్ టి యు ఎన్టీఆర్ జిల్లా శాఖ పక్షాన కోరుతున్నా మని పి ఆర్ టి యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోల రాఘవ రాజు స్థానిక శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను కోరారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహిం చిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశా నికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను సోలా రాఘవ రాజు కలిసి వినతిపత్రం అందజేశారు.విద్యా శాఖ రూపొందించిన నూరు రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారాలు,సెలవుదినాలు, పండుగల్లో 10 వ తరగతి విద్యార్థులకు అధ్యయన తరగతులు నిర్వహించలనే నిబంధన ను సడలించాలనీ, ఉపాధ్యాయులు దా చుకున్న పి ఎఫ్, ఏపీ జి ఎల్ ఐ అమోంట్ లకు నిధులు కేటాయింపు చేసి, ఉపాధ్యాయులకు రుణాలు వెంటనే యిప్పించాలని,అలాగే రాయచోటిలో ప్రభుత్వ ఉర్దూ టీచర్ ఏజాజూ అహమ్మద్ మృతి లాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకొనవలసినదిగా రాఘవ రాజు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ను కోరారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పాలక వర్గ సమావేశం.....



**పెనుగంచిప్రోలు – డిశంబర్ 7( వార్త ప్రభ )**పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి వున్న శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు పాలకవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి తిరుపతమ్మ దేవస్థానం కార్య నిర్వహణ అధికారి డిప్యూటీ కమిషనర్బి .హెచ్ .వి. నాగ కిశోర్ కుమార్ మరియు తిరుపతమ్మ దేవస్థానం చైర్మన్.జంగాల.శ్రీనివాసర రావు. అధ్యక్షత సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సమావేశంలో దేవాదాయ కమిషనర్ కి నివేదిక పంపవలసిన సమస్యల పై తీర్మానించినవి.1.తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు సంతాన లక్ష్మి పూజ టిక్కెట్ 100 రూపాయలు నుండి 200 లకు పెంపుదల చేయు విషయంలో కమిషనర్ కి వంపుటకు ఆమోదతెలిపారు.2.అమ్మవారి దేవస్థానం నందు నూతన ఆర్థిక సేవగా వేద ఆశీర్వాదాలు టికెట్ 500 ఏర్పాటు చేయు విషయంలో కమిషనర్ వారికి నివేదిక పంపటకు ఆమోదం.3.అమ్మవారి దేవస్థానము నందు గార్డెనింగ్ విస్తరణ పాపమాంబ వనం నందు మరియు దేవాలయము చుట్టూ స్ట్రీట్ లైట్ హెూల్స్ ఏర్పాటుకు. 37.50.000. నూతనంగా నిర్మాణం చేపట్టు కళ్యాణమండపం నందు. డి.యి.సీ.టీ.ఏసీ. ను ఏర్పాటు మినీ ఫంక్షన్ హాల్ మరియు కళ్యాణమండపంనకు జనరేటర్స్ ఏర్పాటుకు 83.00.000. ట్రైనింగ్ హాల్ జనరేటర్ రూము నిర్మాణం 2.50.00.000. అంచనాలు ఆమోదం కు 4.వివిధ లైసెన్స్ హక్కులకు సంబంధించి ఎజెండా ఆమోదం పాలకమండలి కార్యవర్గ సమావేశంలో పైన చూపబడిన ఆమోదించటమైనది ఇవన్నీ దేవాదాయ కమిషనర్ వారికి పంపుట కొరకు తిరుపతమ్మ దేవస్థానం కార్యనిర్వాహణ ధికారి మరియు దేవస్థానం చైర్మన్ మరియు పాలక మండల సభ్యులు ఆమోదం తెలిపింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమ శిక్షణతో ఉన్నతంగా ఎదుగుతూ మంచి పేరు తేవాలి

### -టిడిపి నేత కాపా శ్రీనివాస్ రావు

**నూజివీడు,డిసెంబరు 07 (వార్తా ప్రభ ప్రతినిధి)** రావిచార్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడిక తో పుట్టిన గ్రామానికి, చదివిన పాఠశాలకు మరియు చదువు నేర్పిన ఉపాధ్యాయులకు ముఖ్యంగా తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తాం అని మన మంత్రి హామీ ఇచ్చారని, ,అభివృద్ధి కాంక్షించే మనిషి కాబట్టి సమస్యలను సర్పంచ్ లకు మరియు పాఠశాలల అభివృద్ధి కమిటీ లకు తెలిపితే వెంటనే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాం అని తెలియజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటుగా ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అనేకమంది వీరుల వీరా గాథలు చెప్పటం ద్వారా విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెంపొందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దుదాం అని పిలుపునిచ్చారు. తల్లితండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల అవగాహన కలిగి ఉండటం వాళ్ళ చెడు మార్గంలో వెళ్తుంటే గుర్తించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లితండ్రులు, ఉప సర్పంచ్ మోషే , పంచాయితీ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.



## గణపవరంలో క్షేత్రస్థాయిలో మామిడి తోటలు పరిశీలన



**మైలవరం:డిసెంబరు 07 (వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని గణపవరం గ్రామంలో మామిడి పరిశోధన స్థానం, నూజివీడు శాస్త్రవేత్తలు మరియు ఉద్యాన అధికారుల బృందం శనివారం మామిడి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం శాస్త్రవేత్తలు రైతులకు మామిడి సస్యరక్షణ చర్యలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ ఏడాది వాతావరణంలో వచ్చిన మార్పు, అధిక తేమ వలన పూత ఆలస్యమైంద న్నారు.ప్రస్తుతం మామిడి పూతలో తేనె మంచు పురుగు, తామర పురుగు, పక్షి, కన్ను తెగులు ఉన్నట్లు వెల్లడించారు.ఈ చీడ పీడలను నివారించుటకు అవసరమైన సూచనలను రైతులకు తెలియజేసి వారి ప్రశ్నలను నివృత్తి చేశా రు.పూతను ఉత్తేజపరిచి త్వరగా పూత రావడానికి మల్టి-కె 10 గ్రాములు మరియు జింకు 2 వగ్రాములు బోరాన్ 2 గ్రాములు కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.పురుగు మరియు తెగుళ్ల నివారణకు క్లోరిపైరిఫాస్ 50 EC 1మిల్లి లీటరుకి దాంతోపాటుగా సాఫ్ 2 గ్రాములు లీటరుకి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ పర్యటనలో మామిడి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త బి.కె.యమ్. లక్ష్మి, ఉద్యాన ఉప సంచాలకులు దేవముని రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజి కుమార్,ఇంచార్జ్ ఉద్యాన అధికారి పోహైల్ అహ్మద్, వి.ఎ.ఎ మహేష్,రైతులు పాల్గొన్నారు.

## సంఘటితంగా అడుగు వేస్తేనే సమాజ ప్రగతి సాధ్యం-ఎస్ ఐ రామకృష్ణ





**విస్సన్నపేట డిసెంబరు 07 (వార్తా ప్రభ ప్రతినిధి)**తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంఘటితంగా అడుగు వేయడం వలననే విద్యార్థుల ప్రగతి సాధ్యమవుతుందని ఎస్ఐ రామకృష్ణ నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగిన మెగా పేరెంట్స్ పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో తెలియజేశారు. మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అన్న నానుడిని అనుసరించి తొలి గురువు తల్లిగా భరోసా ఇచ్చే తండ్రిగా విద్యార్థికి క్రమశిక్షణ తో కూడిన బంగారు భవిష్యత్తును అందించే స్థానంలో గురువు ఉండటం గురువుని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ విద్యను అభ్యసించి దేశ విదేశాలలో అత్యున్నత స్థాయిలో ఎదిగిన విద్యార్థిని విద్యార్థులు ఎందరో ఉన్నారన్నారు. స్థానిక గ్రామంలో జన్మించిన వ్యక్తి ఇదే హై స్కూల్ కి హెచ్ఎం గా రావడం అందరికీ తెలిసిందే అన్నారు. తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 25వేల రూపాయలు బహుమతిగా అందిస్తానని ప్రకటించడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎస్ఐ చెప్పారు. ప్రభుత్వ కళాశాలలో ఉన్నతంగా రాణించేందుకు 100 మంది ఇంటర్ విద్యార్థులకు లాప్టాప్ లు అందిస్తానని హామీ ఇవ్వడం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు దేవుడు మామయ్య అయ్యారన్నారు. చదువుని మించిన సంపద లేదని అందరూ కష్టపడి ఇష్టంగా చదువుకుంటే మీ అందరి భవిష్యత్తు బాగుంటుందన్నారు. అంతేకాకుండా "డ్రగ్స్ వద్దు బ్రో" అని చెప్పుతూ సమాజంలో గంజాయి డ్రగ్ వైట్నర్ వంటి మత్తు పదార్థాలు నేటి యువతను నాశనం చేస్తున్నాయని ఈ మత్తు వలన మంచి ఏదో చెడు ఏదో కూడా తెలుసుకోలేని పరిస్థితుల్లో ఉంటున్నారని ప్రేమగా చూసే అమ్మ నాన్నలను సైతం లెక్కచేయని వారు ఉన్నారని కొంతమంది తిరగబడుతున్నారని దుర అలవాట్లకు దూరంగా ఉండాలని చోడు స్నేహాలు చేయకూడదని ఆయన చెప్పారు. దుర అలవాట్లు వలన మన లక్ష్యాలను చేరుకోలేమన్నారు. ప్రభుత్వపరంగా యూనిఫాం పుస్తకాలు బూట్లు బెల్టు బ్యాగు ఆడుకోవడానికి క్రీడా పరికరాలు మన ప్రభుత్వం ఇస్తుందని అంతే కాకుండా మధ్యాహ్నం భోజనం పౌష్టిక ఆహారాలతో అందించడం జరుగుతుందని బడిలో ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను తరగతి గదిలలో శ్రద్ధగా అభ్యసించి బడి సమయం ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లి హెూంవర్కులు చేసుకోవాలని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు "డ్రగ్స్ వద్దు బ్రో " కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మనకు తెలిసి ఎవరైనా చెడు అలవాట్లకు లోనైనా వారిని కూడా మార్చేందుకు మన వంతు కృషి చేద్దాం అన్నారు . ఇది చిన్నారుల జీవితాలను చీకటి కాకుండా కాపాడే కార్యక్రమం అని బడిలో వీధిలో ఊరిలో వాడలో " డాగ్స్ వద్దు బ్రో అనే స్లోగన్ "ఎస్ ఐ రామకృష్ణ అందరితో నినాదాలు చేయించారు. మత్తు పదార్థాల సంబంధిత సమాచారాన్ని "ఈగల్" టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి ఫోన్ ద్వారా తెలియజేయాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, హెచ్ఎం శోభాలత ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి క్షేత్రములో స్వాములకు సద్ది ఏర్పాటుచేసిన కొల్లూరి వంశీయులు



**పెడన డిసెంబరు 07 (వార్తా ప్రభ ప్రతినిధి)**పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలోస్థానిక శ్రీ వాసవి క్షేత్రము లోని శ్రీ హరిహర పుత్ర అయ్యన్ అయ్యప్ప స్వామి వారి ఆలయం నందు అయ్యప్ప స్వామి వారి మండలి పూజలలో భాగంగా కొల్లూరి వారి అన్నదమ్ములు ఆడపడుచులు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న మంజులత కొల్లూరి నాగభూషణం అపర్ణకొల్లూరి రాధాకృష్ణ ఉష తుమ్మలపల్లి లక్ష్మీనారాయణరావు వీరవాణి తుమ్మలపల్లి వంశి వర్ధన్ ప్రేమాన్విత దంపతులచేఉదయం గోపూజ గణపతి పూజ శ్రీ అయ్యప్ప స్వామి వారికి 26 రకముల ద్రవ్యములతో అభిషేకములు ప్రత్యేక పూజలు, పడిపూజ కార్యక్రమాలను పట్టణ శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబుఅత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు, భవానిలు పాడిన భక్తి పాటల భజన కార్యక్రమం పలువురి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కొల్లూరి వారి అన్నదమ్ములు కొల్లూరి ఆడపడుచులు ఏర్పాటుచేసిన సద్ది అన్న సమారాధన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భవానీలు భక్తులు 200 మంది శ్రీ స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు తమ సేవలను అందించిన ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఆర్థిక సలహాదారులు సమయమంతుల ముత్యాలరావు కార్యదర్శి మండవల్లి ఖగేంద్ర కార్యవర్గ సభ్యులు కొల్లిపర సుధాకర్ రావు, పాదర్తి కోటేశ్వరరావు సభ్యులు పాదుర్తి శ్రీను మల్లవోలు విశ్వనాథం, ఇమ్మడి మోహన్, పరిశి నాగభూషణం, కొల్లూరి భాస్కర్ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు ఆలపాటి లక్ష్మి సభ్యులు మామిడి రేణుక పొట్టూరి లక్ష్మి, వడ్లకుంట శశికళ పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కొమ్మూరి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉపాధ్యాయులు దండిస్తారు

**-సమాజంలో ఉన్న మంచి చెడులు దేశభక్తి గురించి పిల్లలకు నేర్పించాలి-సెల్ ఫోన్లు పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి -చదువుతో పాటు పిల్లలకు సంస్కారం నేర్పించాలి**

**-పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**



**మైలవరం:డిసెంబరు 07 (వార్తా ప్రభ ప్రతినిధి)**పిల్లల భవిష్యత్తు బాగుండా లన్న ఉద్దేశంతో ఉపాధ్యాయులు దండిస్తూ ఉంటారని,వారిని సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పైనా ఉందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. మైలవరం పట్టణంలోని ఎస్.ఆర్.ఎస్.వి.ఆర్. జి ఎన్.ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్- టీచర్స్ సమావేశాన్ని ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయులు సరికొండ సతీష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు విచ్చేశా రు.ఎంఈఓ-2 ఎల్.బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారు ఎంతోమంది ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు.ముఖ్యంగా కుటుంబంలో మంచి వాతావరణం ఉండాలని,అలాగే సమాజంలో పిల్లలకు మంచి చెడులతో పాటు దేశభక్తిని పెంపొందించాలన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చి తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక చదువుపై ఆరా తీయాలన్నారు. నేటి ప్రపంచంలో సెల్ ఫోన్లు పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతున్నాయని సాధ్యమై నంతవరకు పిల్లలను వాటికి దూరంగా ఉంచాలన్నారు.పిల్లలను క్రమం తప్ప కుండా పాఠశాలలకు పంపించాలని, చదువుతోపాటు పిల్లలకు సంస్కారం నేర్పిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లల కు ఇంటికి వచ్చిన తర్వాత గతంలో దేశభక్తి కథలు చెబుతూ ఉండేవారనీ, ఇప్పుడు ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు.టీవీ, సెల్ ఫోన్ లతోనే అందరూ కాలక్షేపం చేస్తున్నారనీ ఈ సంస్కృతి అందరూ విడనాడాలని కోరారు.విద్యార్థుల తల్లిదండ్రులు కొద్దిగా శ్రద్ధ పెట్టి, వారికి చేదోడు వాదోడుగా నిలిస్తే పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన వారు అవుతారన్నారు. మురుగునీరు వెళ్లి మంచినీళ్లలో కలిసి నా, మంచినీరు వెళ్లి మురునీటిలో కలిసినా పాడయ్యేది మంచినీరు అన్నారు.ఈ విషయాన్ని అందరూ గ్రహించాలన్నారు.పిల్లలలో ఏమైనా పొరపాట్లు గ్రహిస్తే సున్నితంగా పరిష్క రించాలని సూచించారు.వారికి చదువు పై ఏకాగ్రత, దృష్టి లేకపోవటానికి గల కారణాలేంటి అనేదానిపై విశ్లేషించుకోవాలన్నారు.గతంలో గ్రంథాలయాల్లోనే విలువైన సమాచారం లభించేదన్నారు. కానీ ఇప్పుడు టీవీలు, కంప్యూటర్లు, సెల్ఫోన్లలో ఎంతో సమాచారం లభిస్తుం దన్నారు..ఈ విషయంపై పోలీసులకు స్పష్టమైన సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. ఎంపీపీ ఇస్లావతు ప్రసన్న రాణి, ఎంపీడీవో పి.అనురాధ, గ్రామ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ప్రసాద్, చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి సునీల్, మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో లంక లితీష్, మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ చారు గుండ్ల ప్రసాద్,మైలవరం పట్టణం ,వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆర్ వి ఎస్ రామకృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్న డిఆర్డిఏ పిడి




**చేజర్ల డిసెంబరు 07 (వార్తాప్రభ)** మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలు 46.ప్రాథమికోన్నత పాఠశాలలు 6 హైస్కూళ్లు 7 శనివారం అన్నీ పాఠశాలలో ఆత్మీయ తల్లిదండ్రులు ఉపాధ్యాయ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు మరియు విద్యార్థులు తల్లులకు ముగ్గుల పోటీలు మరియు విద్యార్థుల యొక్క తండ్రులకు టగ్గాఫ్ వార్ నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది.విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని హాజరైనటువంటి విద్యార్థులకు తల్లిదండ్రులకు అతిథులకు అందరికీ వడ్డించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా డిఆర్డిఏ పిడి నాగరాజ కుమారి చేజర్ల మండలం స్పెషల్ ఆఫీసర్ గా రావడం జరిగింది. మరియు తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు అధికారులు జిల్లా అధికారులు హాజరైనారు.

## గ్రాడ్యుయేట్ ఓటుకు నమోదుకు రేపే చివరి అవకాశం



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):-** ఎలక్షన్ కమిషన్ ఆదేశముల ప్రకారం ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలోని కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజక వర్గమునకు చెందిన ఓటర్ల జాబితాను ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కార్యాలయం మరియు మున్సిపాలిటీ కార్యాలయంలో పరిశీలనకు అందుబాటులో ఉంచినట్లు ఎన్నికల అధికారి మరియు ఇబ్రహీంపట్నం తాసిల్దారు వెంకటేశ్వర్లు తెలిపారు. నవంబర్ 6 తేదీ వరకు తమకు అందిన దరఖాస్తులను పరిశీలించి, అర్హత కలిగిన వారిని జాబితాలో ఓటర్లుగా నమోదు చేసినట్లు తెలిపారు. కావున దరఖాస్తు చేసుకున్న ఓటర్లు జాబితాను పరిశీలించుకుని, జాబితాపై అభ్యంతరములను ఫారం-7 నందు, సవరణ కొరకు ఫారం-8 మరియు ఓటు నమోదు కొరకు ఫారం-18 దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు.దరఖాస్తులు స్వీకరించుటకు డిసెంబర్ 9 చివరి తేదీ అని, తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు.కావున ఈ అవకాశమును నవంబర్ 1 2001 లోపు డిగ్రీ పట్టా పొంది ఓటు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## దారపురెడ్డి భాస్కరరావు సేవలు అందరికి ఆదర్శం




**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 7(వార్తాప్రభ)**రేమల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మెగా పేరెంట్ మీటింగ్ కార్యక్రమం హెచ్ఎం ఎన్ లోదర్వాల్ అధ్యక్షతన గ్రామస్తులు,దాతలు,తల్లి తండ్రులు సమక్షంలో ఇటీవల సాంఘిక శాస్త్రరాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు పొందిన దారపురెడ్డి భాస్కరరావు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వేలేరు మాజీ సర్పంచులు వేములపల్లి శ్రీనివాసరావు,ఈడే అక్కయ్య,గ్రామ ప్రముఖులు కలపాల రాధాకృష్ణ, యనమదల సుధాకర్ యానమదల శ్రీనివాస్ ,కలపాల సూర్య నారాయణ,కొల్లూర్ చంద్ర కాంత్,అవిరనేని విష్ణువర్ధన్రావు, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సోదిమెళ్ళ శ్యాం,పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు




**మైలవరం:డిసెంబరు 07 (వార్తా ప్రభ ప్రతినిధి)**గత వారం రోజులుగా తమిళనాడులోని అలగప్ప విశ్వవిద్యాలయంలో నిర్వహించిన దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయా ల మహిళా కబడ్డీ పోటీలకు ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్డినిలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి శనివారం తెలియ జేశారు. కళాశాలలో బి.ఎ రెండవ సంవత్సరం చదువుతున్న ఢిల్లీశ్వరి, అశ్విని లు అలాగే మొదటి సంవత్సరం బి.ఎస్సి చదువుతున్న హారిక ఈ పోటీ లకు ఎంపికయ్యారని తెలిపారు.ఈ టోర్నమెంట్ నందు దక్షిణ భారత దేశంలోని 86 విశ్వవిద్యాలయాలు పాల్గొనగా కృష్ణా యూనివర్సిటీ జట్టుకు కళాశాల విద్యార్థినిలు ముగ్గురు మన కళాశాల నుంచి ప్రాతినిధ్యం వహించి జాతీయ పోటీలకు ఎంపిక కావడం జరిగినదన్నారు.అలాగే కళాశాలలో గత నెలలో నిర్వహించిన క్రిష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళా కబడ్డీ పోటీ లలో హనిమిరెడ్డి కళాశాల విజేతలుగా నిలిచిందని వెల్లడించారు.అశ్విని మరియు డిల్లీశ్వరి లు జాతీయ స్థాయి లో కూడా చాలా మంచి ప్రతిభను కనపరచి కృష్ణా యూనివర్సిటీ మూడు రౌండ్స్ వరకు పోరాట పటిమ కనపరచ్చారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి కొనియాడారు.కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.